




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

గురువారం 31, జూలై, 2025






# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి

▸ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క

**బోనకల్, సూర్య మేజర్ న్యూస్) :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క పిలుపునిచ్చారు. బోనకల్ మండలంలోని జానకీపురం గ్రామంలో బుధవారం స్థానిక సంస్థల ఎన్నికలపై సన్నాహక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లు నందిని విక్రమార్క మాట్లాడుతూ గ్రామపంచాయతీలు, మండల ప్రాదేశిక నియోజక వర్గాల్లో అన్నింటా కాంగ్రెస్ జెండా ఎగరాలని నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. నాయకులంతా సమన్వయంతో కలిసి పని చేయాలన్నారు.

2వ పేజీలో...

## ఎలైట్ ఎస్2 నూతన ఫార్మా రిటైల్ అవుట్‌లెట్



# ప్రారంభించిన మాజీ ఎంపీ నామ



- ప్రజలకు అందుబాటు ధరలకు నాణ్యమైన మందులు అందించాలి - మాజీ ఎంపీ నామ
- బ్రాండెడ్ కంపెనీ మందులతో పాటు సర్జికల్ ఐటమ్స్ కూడా అందుబాటులో ఉంటాయి కనుక ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు- ఎలైట్ ఎస్2 ఫార్మా మేనేజింగ్ డైరెక్టర్ రేగళ్ల కృష్ణ ప్రసాద్ (కెపి)

8లో



## 42 శాతం రిజర్వేషన్ సాధించేవరకు బీసీల ఐక్యమత్యంతో ముందుకు సాగాలి

### బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్



**కొత్తగూడెం ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్)-** 42 శాతం రిజర్వేషన్ సాధించేవరకు బీసీల ఐక్యమత్యంతో ముందుకు సాగాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ పేర్కొన్నారు. బుధవారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రైల్వే స్టేషన్ వద్ద జరిగిన ఒకరోజు నిరసన నిరాహార దీక్ష కార్యక్రమాన్ని అయన ప్రారంభించి, ప్రసంగించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ తేలుకుంటే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మంచి గుణపాఠం చెబుతామన్నారు.రెండు జాతీయ పార్టీలు బీసీలను మోసం చేస్తున్నాయన్నారు. బీసీలను ఓట్ల కోసమే చూడొద్దని రాజ్యాంగబద్ధంగా తమకు రావాల్సిన పదవులను ఇవ్వాలని డిమాండ్ చేసారు. బీసీలకు, సబ్బండ వర్గాలకు న్యాయం చేసిన నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. బీసీలకు న్యాయం జరగకపోతే బీసీల తడాఖా ఏంటో చూపెడతామని హెచ్చరించారు.

2లో



4లో

## మిషన్ భగీరథ నీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



## పేదల దీవెనలతోనే ఇందిరమ్మ ప్రభుత్వం : మంత్రి పొంగులేటి

**నేలకొండపల్లి సూర్య( మేజర్ న్యూస్ ) :** పేదల దీవెనలతోనే ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ% గత ప్రభుత్వం పది సంవత్సరాల్లో ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, ఆ ప్రభుత్వ తప్పిదాల వల్ల కోట్లాది పేదలు ఇబ్బందులు పడ్డారని విమర్శించారు.

2వ పేజీలో...

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి

మొదటి పేజీ తరువాయి

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు గత పది సంవత్సరాల బిఆర్ఎస్ దొరల పాలనకు, 18 నెలల ప్రజా ప్రభుత్వంలోని కాంగ్రెస్ పాలనకు జరగనున్న పోరు అని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క మండలంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల కొరకు 18 నెలల కాలంలో సుమారు 300 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేశారని అభివృద్ధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మేరకు 6 గ్యారంటీల పథకాలను అమలు చేస్తుందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత కనిపిస్తుందన్నారు. అన్ని గ్రామ పంచాయతీల్లో ఏకగ్రీవం చేసే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందన్నారు. కలిసొచ్చే పార్టీలను కలుపుకొని పోయి ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలిచే విధంగా ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలని సూచించారు. రాష్ట్రంలో అధికారంలోకి తెచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికల్లో మరో మారు సత్తా చాటాలన్నారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు ప్రభుత్వం పార్టీ అధిష్టానం తప్పకుండా గుర్తిస్తుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్, పీసీసీ జనరల్ సెక్రెటరీ నూతి సత్యనారాయణ, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్, కిసాన్ ఖేత్ జిల్లా నాయకులు పుచ్చకాయల వీరభద్రం,మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు జిల్లా కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వేజెండ్ల సాయి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, మాజీ జెడ్పిటిసి మోదుగు సుధీర్, మహిళా కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షురాలు చేబ్రోలు రమ, క్లస్టర్ ఇంచార్జ్ లు చేబ్రోలు వెంకటేశ్వర్లు, యర్రంశెట్టి సుబ్బారావు, గూడా నరసయ్య శాస్త్రి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నిమ్మ తోట జనప్రియ కుమార్, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు వట్టికొండ రామకృష్ణ, వంగాల రామారావుమండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ హేమన్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి భూక్య భద్రు నాయక్, మండల కాంగ్రెస్ నాయకులు మరీదు శ్రీనివాసరావు, కందుల పాపారావు, బానోతు శ్రీను, మారుపల్లి ప్రేమ్ కుమార్ తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 42 శాతం రిజర్వేషన్ సాధించే వరకు బీసీల ఐక్యమత్యంతో ముందుకు సాగాలి



మొదటి పేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో బహుజన సంఘం నాయకులు భూపతి శీను, తాండ్ర వెంకటేశ్వర్లు, కొదమూరు సత్యనారాయణ, మల్లయ్య, మల్లెల రామనాథం, మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, మాజీ కౌన్సిలర్లు రుక్మందర్ బండారి, అంబుల వేణు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఆరిఫ్ ఖాన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాండ్ర నాగబాబు, గౌస్, మల్లలా శ్రీరామ్ మూర్తి, సత్యనారాయణ (సంపు), నవతన్, బొమ్మిడి రమాకాంత్, బొందుగుల శ్రీధర్, పిల్లి కుమార్, నిజాం, వినోద్, కరాటే శీను, నరేందర్, హబీబ్, తెలంగాణ సురేష్,ఎంఎ మజీద్, ఆవునూరి చంద్రయ్య, హైమత్, బీ శ్రీనివాస్, బీసీ,ఎస్టి, ఎస్సి సంఘాల నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండలంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ





**అశ్వారావుపేటరూరల్, సూర్య (మేజర్‌న్యూస్) –** అశ్వారావుపేట మండలంలో స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ విస్తృత పర్యటన చేశారు. ముందుగా మామిళ్ళవారిగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల ఆర్థిక చేయూతతో నెలకొల్పబడిన పాఠశాల గ్రంథాలయాన్ని ప్రారంభించి ఉపాధ్యాయులను అభినందించారు. స్థానిక గ్రామస్తులను విద్యావంతులను ఉద్యోగులను ఎమ్మెల్యే ప్రతిష్టాత్మకంగా విద్యాభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన నేను సైతం విద్యాభివృద్ధికి చేయూత కార్యక్రమంలో భాగస్వామ్యమై వారి వారి సొంత గ్రామాలలో ఉన్న పాఠశాలల అభివృద్ధి విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేసే కార్యక్రమాలకు చేయూతనివ్వాలన్నారు. అనంతరం కొండతోగు మారుమూల గిరిజన గ్రామాన్ని సందర్శించి నూతనంగా నిర్మించిన పాఠశాల భవనాన్ని భద్రాచలం ఐటీడీఏ పీవో బి రాహుల్, డిడి మణమ్మ, ఎంపీడీవో అప్పారావు, ఎంఈఓ ప్రసాద్ రావుతో పాటు ఉన్నత అధికారులతో కలిసి ప్రారంభించారు. మండల కేంద్రంలో గల రైతు వేదికలో ఆకాంక్ష మేళ వోకల్ ఫర్ లోకల్ ఆకాంక్షిత జిల్లా కార్యక్రమం స్వయం సహాయక సంఘం మహిళలచే తయారు చేయబడిన ఉత్పత్తుల ప్రదర్శన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు అనంతరం ప్రభుత్వ క్యాంపు కార్యాలయం నందు మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల హక్కు పట్టాలను లబ్ధిదారులకు అందించారు. శ్రీశ్రీ కళ్యాణ మండపం నందు కలకోటి వారి నిత్చయ తాంబూలాల వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. పేరాయిగూడెం గ్రామంలో అనారోగ్యంతో మరణించిన నార్లపాటి సూరిబాబు భౌతిక కాయాన్ని సందర్శించి ఘననివాళి అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయుకులు జూపల్లి రమేష్, సుంకవల్లి వీరభద్రరావు , కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల దీవెనలతోనే ఇందిరమ్మ ప్రభుత్వం : మంత్రి పొంగులేటి

మొదటి పేజీ తరువాయి



ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చాక 16 లక్షల మందిని కొత్తగా పాత కార్డుల్లో చేర్చామని తెలిపారు. ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ ప్రారంభించి, మూడు నెలలకు ఒకేసారి ఇచ్చామని గుర్తుచేశారు. గతంలో రైతులకు వరి వేస్తే ఉరి అనిపించగా, ఇప్పటి ప్రభుత్వం క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తోందని చెప్పారు. పది నెలల్లో 21 వేల కోట్ల రుణమాఫీ జరిపినట్లు పేర్కొన్నారు. మహిళల సంక్షేమంపై దృష్టి సారించామని, ఉచిత బస్సు ప్రయాణానికి 5 వేల కోట్లు అదనంగా ఖర్చు చేస్తూ భారంగా భావించడం లేదని మంత్రి స్పష్టం చేశారు. "కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు సాగుతోంది" అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ అవుతున్నాయని, మూడు విడతల్లో పేద కుటుంబాలకు ఇళ్లు అందజేయనున్నట్లు హామీ ఇచ్చారు. "ప్రతి అర్హుడికి ఇల్లు ఇచ్చే బాధ్యత నాది. పేదల ఇంటి పెద్ద కొడుకులా నేను మీతో ఉంటాను" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక వసతులు ఏర్పాటు అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

### పాల్వంచ సొసైటీ అధ్యక్షులు రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) –** అధికారులు గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు మౌళిక వసతులు ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకోవాలని పాల్వంచ కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పాల్వంచ మండలం పరిధి జగన్నాధపురం గ్రామంలోని పంచాయతీ కార్యాలయం పీసా గ్రామ సభ నిర్వహించారు. ఈ సభలో పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా వారికీ అవసరమైన నీరు,రోడ్డు, డ్రైన్లు విద్యుత్, వైద్యం వంటి మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు.పీసా గ్రామసభలో జగన్నాధపురం లోని ఏ-4 మద్యం షాపు నిర్వహణకు గ్రామస్తులు ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ బి నారాయణ, పంచాయతీ కార్యదర్శి చెన్నకేశవరావు, పీసా కమిటీ సభ్యులు ధర్మసోత్ రమేష్, బానోత్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, మాజీ జడ్పిటిసి మాలోత్ నందా నాయక్, కాంగ్రెస్ నాయకులు కొండం పుల్లయ్య, బండ్లపల్లి వెంకట నారాయణ, కందుకూరి రాము, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతి వర్ధన్, అలెక్స్, ధర్మసోత్ సేవియా, బానోతు బాలాజీ నాయక్, మలోత్ లోక్య,బాబు రావు, వెంకటేష్, చింటూ, బిచ్చ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడుకుందాం

### చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా సంస్థ చేస్తున్న కృషిని స్వాగతిస్తున్నాం

### మిలియన్ మొక్కల లక్ష్యాన్ని సంస్థ నిర్దేశించుకోవడం అభినందనీయం

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్) –** పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అందుకు మొక్కలు విరివిగా నాటడం వల్ల ప్రకృతి సమతుల్యతను కాపాడుకోవచ్చని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని ఎస్సిబి నగర్ మోడ్రన్ ఇక్రా పాఠశాలలో చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా సంస్థ చేపట్టిన మిలియన్మొక్కల పంపిణి కార్యక్రమాన్ని బుధవారం సాబీర్ పాషా ప్రారంభించి మాట్లాడారు. వాతావరణంలో వస్తున్న పెను మార్పులకు కారణం సమతుల్యత లోపించడమే నన్నారు. జీవకోటి మనుగడకు మొక్కలు ప్రధానమని ప్రతి ఒక్కరు మొక్కలను నాటడంతోపాటు పరిరక్షించాలని సూచించారు. చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా సంస్థ మిలియన్ మొక్కలు పంపేందుకు, నాటేందుకు నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని ఈ సంస్థను ప్రతి ఒక్కరు ప్రోత్స హించాలని సూచించారు. కార్యక్రమంలో చంద్రగిరి శ్రీనివాసరావు, ఎస్ కె ఫహీమ్, ప్రిన్సిపాల్ బాసిత్, మొక్కల వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



# కృత్రిమ కాలు అందించిన యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్



**చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్) –** కొత్తగూడెంకు చెందిన ట్రాన్ జెండర్ ప్రమాదవశాత్తు కాలు కోల్పోయి నడవలేని స్థితిలో ఉన్న విషయాన్ని స్థానిక నాయకులు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ దృష్టికి తీసుకురావడంతో రూ 5లక్షల 50 వేల విలువైన జర్మన్ టెక్నాలజీతో నడవడానికి అనుకూలంగా ఉండే కృత్రిమ కాలును వారికి మండలంలోని విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలో గల రెవిన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో బుధవారం అందించారు. ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కసనబోయిన రామ్మూర్తి, కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు పాల సత్యనారాయణ రెడ్డి, సుజాతనగర్ మండల అధ్యక్షులు వాంకుడోత్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ముంపు ముంచుకొస్తున్నా మేల్కొనని కాంగ్రెస్ పాలకులు





**రామయ్యను ముంచుతూ దొంగ దండాలు పెడుతున్న బిజెపి నాయకులు..**

**కుప్పకూలిన రిటర్నింగ్ వాల్ ని సందర్శించే తీరికలేని ప్రజాప్రతినిధులు..**

**ముంపు పై స్పందించకుంటే కాంగ్రెస్ బిజెపి పార్టీలకు గుణపాఠం తప్పదు..**

**సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు..**

**సిపిఐ ఎం ఆధ్వర్యంలో ముంపు ప్రాంతాల అధ్యయన యాత్ర..**

భద్రాచలం,సూర్య (మేజర్‌న్యూస్)– ఓవైపు ముంపు ముంచుకొస్తున్నా కాంగ్రెస్ పాలకులు మేల్కోనకుండా మీనమేషాలు లెక్కపెట్టడం సరైనది కాదని పోలవరం ప్రాజెక్టుతో భద్రాచలానికి వచ్చే ముంపుపై అఖిలపక్షాన్ని కలుపుకొని కార్యచరణ రూపొందించాలని, ఓవైపు భద్రాద్రి రామయ్యను ముంచుతూ మరోవైపు దొంగ దండాలు పెడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ముందు ఐదు పంచాయతీలను తెలంగాణలో కలిపి రామయ్య భూములకు శాశ్వత పరిష్కారం చూపాలని సిపిఐఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు హితవు పలికారు. బుధవారం సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కరకట్టరక్షణ,పోలవరం ముంపు అధ్యయన యాత్రలో మచ్చ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. కరకట్ట రక్షణ గోడ కూలి నెలరోజులవుతున్న తాజా మాజీ ఎమ్మెల్యేలు గాని ఎంపీ మంత్రులు గాని సందర్శించకుండా పదవుల కోసం కొట్టుకోవడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. పట్టణంలోని శివారు కాలనీలకు ముంపు ప్రమాదం ముంచుకొస్తున్న స్పందన లేని ప్రజాప్రతినిధులు మనకు అవసరమా అని ప్రశ్నించారు.

**ఓవైపు ముంచుతూ మరోవైపు దొంగ దండాలు పెడుతున్న బిజెపి నాయకులు.....**

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఓవైపు పోలవరంతో భద్రాద్రి రామయ్యను ముంచుతూ మరోవైపు దొంగ దండాలు పెడుతూ మోసకారి పర్యటన మానుకోవాలని హెచ్చరించారు. ఐదు పంచాయతీలను భద్రాచలంలో కలపడం ద్వారా రామయ్య భూములకు శాశ్వత పరిష్కారం దక్కుతుందన్న విషయం తెలిసినప్పటికీ విభజన పేరుతో చిచ్చురేపి ఇప్పుడు రామయ్య భూములపై బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మొసలి కన్నీరు కార్చితే ఇక్కడ ప్రజలు నమ్మరని స్పష్టం చేశారు. పోలవరం బ్యాక్ వాటర్ తో భద్రాచలానికి కలిగే ముంపుకి కాంగ్రెస్, బిజెపి పార్టీలే బాధ్యత వహించాలని కరకట్ట పునర్ నిర్మాణంలో నిర్లక్ష్యం వహిస్తున్న ఆయా పార్టీలకు ఇక్కడి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. రాష్ట్రంలో 9 ఏళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ సైతం భద్రాచలానికి తీవ్ర అన్యాయం చేసిందని కరకట్ట నిర్మాణానికి రూ 2000 కోట్ల నిధులు కేటాయిస్తామని కెసిఆర్ ఇక్కడ ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. భద్రాద్రి రామయ్య తో పాటు ఇక్కడ ప్రజలను ముంచే పాపం కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ పార్టీలకు తప్పక తగులుతుందని మచ్చ స్పష్టం చేశారు. సిపిఐ ఎం ఆధ్వర్యంలో ముంపు అధ్యయన యాత్ర పేరుతో కుప్పకూలిన రక్షణ గోడ నుండి సుభాష్ నగర్ ప్రాంతం వరకు పర్యటన నిర్వహించి లోతట్టు ప్రాంత ప్రజలతో మమేకమై వారి సమస్యలను చర్చించామని అన్నారు. వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కరకట్ట పునర్ నిర్మాణ పనులు చేపట్టకపోతే పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమించేందుకు సిద్ధంగా ఉన్నామని సుభాష్ నగర్ కాలనీ వద్ద నిర్మిస్తున్న కరకట్ట పనులు వేగవంతంగా పూర్తి చేయాలని లేని పక్షంలో ఆగస్టులో గోదావరి వరద రూపంలో పెనుప్రమాదం సంభవించే అవకాశం ఉందని దానికి కాంగ్రెస్ బిజెపి పాలకులే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ అధ్యయన యాత్ర ప్రారంభ సభకు పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షత వహించగా రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు పారిల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు నాదెండ్ల లీలావతి, ఉస్తేల జ్యోతి, బెల్లంకొండ కుసుమ, నకిరేకంటి నాగరాజు, ధనకొండ రాఘవయ్య, జీవనజ్యోతి,చాట్ల శ్రీనివాసరావు అజయ్ కుమార్, కుంజా శ్రీనివాస్,సంద్ర భూపేంద్ర, డివైఎఫ్ఐ అధ్యక్షులు దారిశెట్టి సతీష్ బాబు, మాజీ డివైఎఫ్ఐ నాయకులు అన్నం వెంకట్ యాత్రకు సంఘీభావం తెలిపారు. శాఖ కార్యదర్శులు గోవర్ధన్ ఝాన్సీ, డి రామకృష్ణ, పుణ్యావతి, రమణ నాయకులు నాగలక్ష్మి, వెంకట్, చక్రి, సూరమ్మ, గణపతమ్మ, ఎస్ఎఫ్ఐ నాయకులు రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం రక్షణకు కరకట్టను బలోపేతం చేయాలి- సిపిఎం డిమాండ్



**భద్రాచలం, సూర్య( మేజర్ న్యూస్ )–** పోలవరం బ్యాక్‌వాటర్ ప్రభావంతో భద్రాచలంలో ఏర్పడుతున్న ముంపు ప్రమాదం, కరకట్ట భద్రత సమస్యలపై సిపిఎం పార్టీ ప్రత్యేక దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో సిపిఎం ఆధ్వర్యంలో భద్రాచలం కొత్తకాలనీ స్లూయిజ్ నుండి రామాలయం వరకు కరకట్ట పరిస్థితి, స్లూయిజుల నిర్వహణ పై పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కరకట్ట బలహీనంగా మారుతుండటం, స్లూయిజులు ఖరాబవటం వల్ల వచ్చే వర్షాకాలంలో ముంపు భయం పెరుగుతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే కరకట్టను బలోపేతం చేయాలని, స్లూయిజులను మరమ్మతు చేసి, ముంపు నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ, “పోలవరం ప్రాజెక్టు వల్ల ముంపునకు గురవుతున్న భద్రాచలానికి ప్రత్యేక ప్రణాళిక అవసరం. మేము ప్రజల శ్రేయస్సు కోసం ఉద్యమం ముమ్మరం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి,బాలనర్సారెడ్డి,వైవి రామారావు, సంతోష్, సీతాలక్ష్మి, లీలావతి, కుసుమ, జ్యోతి, కుంజా శ్రీను, నాగరాజు, భూపేందర్, ఫీరోజ్, తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలలో జాతీయ విపత్తులపై విద్యార్థులకు అవగాహన సదస్సు






**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తహసిల్దార్ మణిధర్ అధ్యక్షతన బుధవారం జాతీయ విపత్తుల నివారణ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఎన్‌డిఆర్ఎఫ్ ఇన్స్‌పెక్టర్ రాజిబ్ దరిపా వివిధ అంశాలను ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ విజయవాడ 10వ బ్యాచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో వరదలు, విపత్తులు, అగ్నిప్రమాదం వంటి సంఘటనలు జరిగిన సమయంలో ప్రజలు తమను తాము ఏ విధంగా రక్షించుకోవాలో వివరంగా చేసి చూపించారు. ఈ విధానం పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తాసిల్దార్ అన్నారు. ఈ ప్రాంతంలో ఏదో సమయంలో గోదావరి నదికి వరదల సంభవిస్తూ ఉంటాయని అన్నారు. దాని దృష్ట్యా ఎన్డిఆర్ఎఫ్ సూచనలు, సలహాలు పాటించాలన్నారు. ఎన్‌డిఆర్ఎఫ్ ఇన్స్‌పెక్టర్ రాజిబ్ దరిపా కళాశాల విద్యార్థుల చేత కొన్ని రకాల ఆపత్కాల నివారణ అంశాలను చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ యన్ శేషబాబు,ఎన్డిఆర్ఎఫ్ సిబ్బంది జగదీష్, తిరుపతిరావు, అరవింద్ కెఆర్ దుబే, చిన్ని రాము,కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఆర్టిఐ అమలుపై రాష్ట్ర కమిషనర్ల పర్యటన- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) అమలు పరిస్థితిని సమీక్షించేందుకు రాష్ట్ర ముఖ్య సమాచార కమిషనర్లు పి.వి.శ్రీనివాసరావు, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్య రెడ్డి జిల్లా పర్యటన చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రెండు రోజుల పర్యటనలో భాగంగా గురువారంఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు అన్ని శాఖల ప్రజా సమాచార అధికారులు (పిఐఓలు) అప్పిలేట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించబడుతుందని, అలాగే మధ్యాహ్నం 3:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు అప్పీలు దారులతో విచారణ ఉండనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఆగస్టు 1న ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు మరో విడత ఆర్టీఐ అప్పీల్ విచారణలు జిల్లా కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించబడతాయని వివరించారు. ఈ సందర్భంగా, అన్ని శాఖల పిఐఓలు, అప్పిలేట్ అధికారులు 6(1) కింద దాఖలైన ఆర్టీఐ దరఖాస్తుల రసీదులు, ప్రశ్నలు, సమాధానాలు,అవసరమైన పాయింట్‌వారీ కౌంటర్ సమాచారంతో విచారణలకు తప్పకుండా హాజరుకావలసినదిగా కలెక్టర్ ఆదేశించారు. అన్ని విభాగాల పిఐఓలు, ఏఏలు ఇంటరాక్షన్ సెషన్‌కు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. సమాచార హక్కు చట్టం అమలులో పారదర్శకత పెంపొందించడంలో భాగంగా, ప్రతి కార్యాలయంలో ఆర్టీఐ బోర్డులను మార్గదర్శకాల ప్రకారం నవీకరించి, ప్రదర్శించాలనీ, ఇందుకు తగిన చర్యలు వెంటనే చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# ఇల్లందు సబ్ జైలును సందర్శించిన జడ్జి కీర్తి చంద్రిక రెడ్డి



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) –** ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి బుధవారం ఇల్లందు సబ్ జైలును సందర్శించారు. అనంతరం పలు రికార్డులు పరిశీలించి నారు, ఖైదీలకు మెనూ ప్రకారం సదుపాయాలు అందుతున్నాయో లేవో వారిని అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున పరిశుభ్రత పాటించాలని ఖైదీలకు సూచనలు చేశారు ,ఆర్థిక స్తోమత లేని ఖైదీలకు ఫ్రీ లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా న్యాయవాదిని నియమిస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్జితో పాటు సబ్ జైల్ సూపరింటెంట్ ఎన్. చంద్రశేఖర్, హెడ్ వార్డెన్ భుజరంగరాజు సబ్ జైల్ సిబ్బంది కె. శ్రీనివాస్, భాస్కర్, లీగల్ ఎయిడ్ న్యాయవాద, కీర్తి కార్తీక్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో పారిశుద్ధ్య లోపం

**కనీస పరిశుభ్రత పాటించని సిబ్బంది**

**సీజనల్ వ్యాధులు ప్రభల్లే అవకాశం**





**అశ్వరావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్) –** అశ్వరావుపేట పట్టణ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పారిశుధ్యం పడకేసింది. ప్రధాన దారి వద్ద స్కూల్ లోపల గోడ పక్కన గల స్థలంలో విచ్చలవిడిగా చెత్త పడేసి, పడేసిన చెత్తలో నుంచి పురుగులు కూడా వస్తు కనిపిస్తున్నాయి. స్కూలు లోపలికి వెళుతున్న విద్యార్థులు ఆ చెత్త నుండి వచ్చు కుళ్ళు వాసనకు అనేక అవస్థలు పడుతున్నారు. అదేవిధంగా వర్షాకాలం కావడంతో చెత్త పేరుకుపోయి పురుగులు వచ్చే స్థితిలో ఉంటే దోమలు పెరిగి సీజనల్ వ్యాధులు ద్వారా ఈ విద్యార్థులు వ్యాధుల బారిన పడితే ఒకేసారి పదుల సంఖ్యలో విద్యార్థులు హాస్పిటల్లో చుట్టూ తిరగక తప్పే విధంగా లేదు. ఒకే స్థలంలో రెండు స్కూల్లు ఒక హాస్టల్ ఉన్న కానీ ప్రధాన దారి అయినప్పటికీ ఏ సిబ్బంది కూడా కనీస పారిశుధ్యాన్ని పాటించకుండా సంబంధిత చర్యలు తీసుకోకుండా అలా వదిలేయడం పట్ల వారి విధి నిర్వహణపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# ట్రిబుల్ ఐటీ ఎంపికైన విద్యార్థినికి సన్మానించిన ఐటిడిఎ పిఓ బి.రాహుల్

### విద్యార్థినికి లాప్టాప్ అందిస్తానని హామీ ఇచ్చిన పీవో



దమ్ముపేట, సూర్య (మేజర్ న్యూస్) - మండల కేంద్రంలోని అంకంపాలెం ఆశ్రమ పాఠశాలలో 100% ఉత్తీర్ణతతో 105/105 మండలంలోని ప్రైవేటు పాఠశాల విద్యార్థులను అధిగమించి అత్యధిక మార్కులు సంపాదించి రాష్ట్రస్థాయిలో విద్యార్థులు పోటీపడే బాసర ఐఐటీకి అంకంపాలెం ఆశ్రమ పాఠశాల విద్యార్థిని ఇర్ప కావ్య ఐఐటీలో సీటు సంపాదించిందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. బుధవారం దమ్ముపేట డి గొల్లగూడెం గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన ఇర్పా కావ్యను ఉపాధ్యాయుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంకంపాలెం ఆశ్రమ పాఠశాలలో చదివి పదవ తరగతి ఉత్తమ ఫలితాలతో పాటు ట్రిబుల్ ఐటీ బాసరకు సెలెక్ట్ అవడం చాలా సంతోషకరమని, కావ్యను ఆదర్శంగా తీసుకొని తోటి విద్యార్థులు కూడా బాగా చదివి అత్యుత్తమ మార్కులు సాధించి వేరే రాష్ట్రాలలో సీట్లు సంపాదించి గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన కావ్య కు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని రెండు సంవత్సరాలలో ఆ విద్యార్థినికి లాప్టాప్ అందిస్తానని విద్యార్థినికి తెలిపారు.

# పార్కల గండిలో ఎరుకల హక్కుల పోరాట సమితి జిల్లా సమావేశం

### పాల్గొన్న జాతీయ కో కన్వీనర్ గరికె శ్రీనివాసరావు..



దమ్ముపేట, సూర్య (మేజర్ న్యూస్) - మండల పరిధిలోని పార్కల గండి గ్రామంలో ఎరుకల హక్కుల పోరాట సమితి సమావేశం గరికే రాంబాబు ఎరుకల అధ్యక్షతన ఆల్ ఇండియా సమావేశం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎరుకల ఎంప్లాయిస్ సంఘం జాతీయ కో- కన్వీనర్ గరిక శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ ఎరుకల జనాభా దామాషా ప్రకారం విద్య ఉద్యోగ సంక్షేమ ఆర్థిక రాజకీయ సామాజిక సాంస్కృతిక రంగాలలో తమ వాటాను సాధించుకోవడం కోసం 1993 ఆగస్టు 3వ తేదీన ఒలిగి ప్రభాకర్ ఎరుకల ఆధ్వర్యంలో ఎరుకల హక్కుల పోరాట సమితి (ఏఐవైహెచ్‌పియస్ ) ఆవిర్భించి 29 సంవత్సరాలు అడిగిడుతున్న సందర్భంలో ఆగస్టు 3 తేదీన హైదరాబాదులోని భాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే 29వ ఆవిర్భావ దినోత్సవానికి ఆదివాసి ఎరుకల మేధావులు,ఉద్యోగ సంఘాలు,ఉపాధ్యాయులు, ఉద్యమ నాయకులు, మహిళలు, ఏకలవ్య యువసేన కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే ఎరుకల జాతికి ప్రత్యేకమైన స్థానం మొదటి నుంచి ఉందని అత్యంత గొప్ప ఖ్యాతిని గడించిన ఎరుకల జాతి గొప్ప నిర్మాణాలకు సాక్ష్యం అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరావు, వెంకటేశ్వర్లు, ప్రకాష్, నరేష్,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాన్ని సందర్శించిన జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వీరబాబు



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) - ఇల్లందు జె కే కాలనీలోని శాఖ గ్రంధాలయాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వీరబాబు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గ్రంథాలయంలోని పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గ్రంథాలయానికి వైఫై కనెక్షన్ లేకపోవడంతో చదువరులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి వైఫై కనెక్షన్ మంజూరు చేశారు. అదేవిధంగా గ్రంథాలయానికి దిన,వార పత్రికలు, కాంపిటేటివ్ పరీక్షల కోసం ఏర్పాటుచేసిన స్టడీ మెటీరియల్ గురించి లైబ్రేరియన్ డి. రుక్మిణీ అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ వెంట జిల్లా గ్రంధాలయ సంస్థ ఇన్చార్జి నవీన్ పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ నీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్





పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని తోగ్గూడెం మిషన్ భగీరథ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను బుధవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించి ప్రతి ఇంటికి నాణ్యమైన తాగునీరు చేరేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన ప్లాంట్‌లో గ్రిడ్ నుండి నీటి ప్రవాహం, నీటి నిల్వ సామర్థ్యం, రోజువారి మండల డిమాండ్, గ్రామాల వారిగా నీటి సరఫరా స్థితిగతులను తదితర అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్లాంట్లో వివిధ దశల్లో అమలవుతున్న నీటి శుద్ధి ప్రక్రియను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. ప్రతి దశలో చేపడుతున్న పరీక్షలు, శుద్ధీకరణ పద్ధతులు మరియు ల్యాబ్ పరీక్షల ప్రమాణాలను గురించి అధికారులను వివరంగా అడిగి తెలుసుకున్నారు. ప్లాంట్ నిర్వహణలో ఉన్న సాంకేతిక పరికరాలు, ఫిల్టర్ల పనితీరు, కెమికల్ దోసింగ్ గురించి పరిశీలించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో నీటి కాలుష్యం పెరుగుతుందని దానికి అనుగుణంగా, నీటి శుద్ధి పరీక్షలు నిర్వహించి పరిశుభ్రమైన నీరు సరఫరా జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలన్నారు.వాటర్ ఫిల్టర్ బెడ్ భవనం పైన సోలార్ వ్యవస్థ ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చని దానికి అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. వాటర్ ప్లాంట్ ఆవరణలో ఖాళీ ప్రదేశం అధికంగా ఉన్నందువలన ఆదాయాన్ని చేకూర్చే మొక్కలను నాటాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ నలిని, పాల్వంచ తాసిల్దార్ ధారా ప్రసాద్, మిషన్ భగీరథ గ్రిడ్ డిఈ సాయి, ఏఈ వెంకటేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) - మండలంలోని జగన్నాథపురం గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలు ఓపీ, రిజిస్ట్రేషన్ కౌంటర్, ల్యాబ్, ఇన్‌పేషెంట్ వార్డు, వ్యాక్సినేషన్ గదులను పరిశీలించారు.అనంతరం ఆసుపత్రిలో విధుల్లో ఉన్న మెడికల్ ఆఫీసర్‌తో పాటు ఇతర సిబ్బంది హాజరును పరిశీలించి, విధి నిర్వహణ పట్ల అలసత్వం ప్రదర్శించకుండా ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులను పర్యవేక్షిస్తూ, వారికి అందుబాటులో ఉన్న మందుల గురించి తెలుసుకున్నారు.రోగులతో ప్రత్యక్షంగా మట్లాడి,వారికి అందుతున్న వైద్య సేవలు, వైద్యులు అందుబాటులో ఉంటున్నారా? మందులు ఇస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పట్ల అత్యంత ప్రాధాన్యం ఇస్తుంది అని, ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ఆసుపత్రి సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధుల్లో నిబద్ధత చూపాలని ఆదేశించారు. అన్ని రకాల అవసరమైన మందులు, వ్యాక్సిన్లు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా స్టాక్ పూర్తయ్యేలోపే ముందుగానే ఇండెంట్ చేసి తెప్పించుకోవాలని సూచించారు. ఎక్స్‌పైర్ అయ్యే ఔషధాలపై అప్రమత్తంగా ఉండాలని, అవి ఆసుపత్రిలో నిల్వ ఉండకూడదని స్పష్టం చేశారు.ప్రత్యేకంగా వర్షాకాలం నేపథ్యంలో డెంగ్యూ, వైరల్ ఫీవర్ల చికిత్సకు అవసరమైన మందులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచాలని సూచించారు. గర్భిణీల వివరాలు నిబంధనల ప్రకారం ఆన్లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.అంతేకాకుండా, ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట డాక్టర్ రాజు, సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ అస్థిరతకు కాంగ్రెస్ కుట్ర



### రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ దొందు దొందే

### తెలంగాణలో బీసీలకు న్యాయం చేస్తాం

### విచ్ఛిన్నకర శక్తుల నుండి దేశాన్ని కాపాడేది మోదీ సర్కారే

### విలేకరుల సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) - భారత ప్రజలను చిన్నభిన్నం చేసి దేశ అస్థిరతకు కాంగ్రెస్ పార్టీ కుట్ర చేస్తుందని భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలో రామచంద్రరావు మాట్లాడారు.పహల్గాం ఉగ్రదాడి విషయంలో పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పడానికి రూపొందించిన సింధూర్ ఆపరేషన్ విజయవంతం అయిందని, కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేక అభూత కల్పనలతో బిజెపి ప్రభుత్వంపై నిందారోపణలు చేస్తూ పాకిస్తాన్ ను వెనకేసుకు వచ్చిందని ఆరోపించారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ తో లోపాయికారం కుదుర్చుకొని ఏమి ఎరగనట్లు నటిస్తుందని దుయ్యబట్టారు. బీసీ రిజర్వేషన్ల ను అడ్డుపెట్టుకొని కాంగ్రెస్ ఆచరణ కానీ వాగ్దానాలను చేస్తున్నదని, ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, బిజెపి ద్వారానే బీసీలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్, రాష్ట్ర నాయకులు హుస్సేన్ నాయక్, ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి గోపికృష్ణ, నాయకులు మురళి కృష్ణ, మహిళా సంఘం నాయకురాలు సుచిత్ర పాసి, రామ్ చందర్ నాయక్, బట్టు సురేష్, గోపాల్, శివ ఖండేల్వాల్, దోమల మహేష్, ఆర్ నాగరాజు, మావునూరి మాధవ్, శాసనాల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదలకు కృషి తోడైతే అద్భుత విజయాలు సాధ్యం......

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-తల్లిదండ్రుల ప్రోత్సాహంతో చదువులో రాణించాను**
**-సమర్థవంతంగా విధుల నిర్వహణకు క్షేత్రస్థాయి అనుభవం దోహదపడుతుంది**
**-2024 ఐఏఎస్ బ్యాచ్ లో 11వ ర్యాంక్ సాధించిన సాయిశివాని అభినందించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం (సూర్య బ్యూరో): మనలో ఉన్న పట్టుదలకు, కృషి తోడైతే అద్భుత విజయాలు సాధ్యం అవుతాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. 2024 ఐఏఎస్ బ్యాచ్ లో 11వ ర్యాంక్ సాధించిన తెలంగాణ, వరంగల్ కు చెందిన ఇ. రాజు, రజిత దంపతుల కుమార్తె ఇ. సాయి శివాని తల్లిదండ్రులతో కలిసి బుధవారం ఖమ్మం కలెక్టరేట్, కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కలెక్టర్, సాయి శివాని, ఆమె తల్లిదండ్రులకు శాలువా కప్పి కలెక్టర్ సన్మానించి అభినందనలు తెలిపారు.ఐఏఎస్ బాధ్యతలు, ట్రైనింగ్, పరిపాలన విధులు ఏ విధంగా ఉంటాయో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆమెకు వివరించారు.క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకున్నప్పుడే ప్రభుత్వ అధికారి, తన విధులను సమర్థవంతంగా నిర్వర్తించగలరని అన్నారు.అధికారులు ప్రజలకు సేవలు అందించడానికి ఎంతో అవకాశమున్నదని, నేనేం చేస్తున్నాను, సమాజం నా నుండి ఏం ఆశిస్తున్నది, నా పరిధిలో ఏం చేయగలను అన్నది ఆలోచించాలన్నారు.ప్రజలు ప్రశ్నిస్తున్నారని, ప్రజలకు జవాబుదారీగా ఉన్నప్పుడే విధుల నిర్వహణ చేయగలమని, వృత్తికి న్యాయం చేయగలమని కలెక్టర్ తెలిపారు. ప్రజల్లో నమ్మకాన్ని ఎప్పుడు కోల్పోవద్దని ఆయన సూచించారు.మనం చేసే పనిలో అనేక ఇబ్బందులు, కష్టాలు వస్తాయని వాటిని తట్టుకుని మళ్ళీ నిలబడాలి అని అన్నారు. సమాజంలో మనకు అనేక మంది స్ఫూర్తిని ఇచ్చేవారు ఉన్నారని, మనల్ని కష్టపడి చదువించిన తల్లిదండ్రులు మనకు స్ఫూర్తిగా ఉంటారని అన్నారు. చిన్నతనంలో తాను సాధారణ విద్యార్థి మాత్రమేనని, జీవితంలో ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని ఐఏఎస్ ఫస్ట్ ర్యాంక్ పాస్ అయ్యానని అన్నారు. మనకు ఉన్న సామర్థ్యంతో పాటు సరైన సమయంలో కష్టపడి పని చేయడం చాలా అవసరమని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.

## సాంఘిక సంక్షేమ గురుకులాలను ఆకస్మిక తనిఖీచేసిన ముదిగొండ యం.పి.డి.ఓ కిషోర్



మధిర, సూర్య మేజర్ న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ గురుకులాలలో అనేక సదుపాయాలు కల్పిస్తుండగా వాటిని పూర్తిగా విద్యార్థులకు అందించే విధంగా కృషి చేయాలని ముదిగొండ ఎంపీడీవో వాల్మీకి కిషోర్ అన్నారు. బుధవారంమధిర మండలం పరిధిలోని కృష్ణాపురంలో గల తెలంగాణ సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల,కళాశాల(ముదిగొండ)ను ఆయన ఆకస్మిక తనిఖీ చేసి పరిశుభ్రం, వైద్య సదుపాయాలు మరియు ఆహార విషయాల గురించి విద్యార్థులతో మాట్లాడి ఆరా తీశారు. వివిధ విషయాలలో సంబంధిత కాంట్రాక్టర్లను సమాచారం అడిగి తెలుసుకుని మరికొన్ని సూచనలు చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ కనగాల శ్రీనివాస్ రావుతో మాట్లాడుతూ విద్యార్థుల విషయంలో సిబ్బంది పూర్తి అప్రమత్తత కలిగి ఉండాలనన్నారు.

## నిరుపేదలకు నోటు పుస్తకాలు వితరణ



కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జూలై 30 : స్థానిక అంబేద్కర్ నగర్ కు చెందిన వేము రమేష్ (పాన్ షాప్) ఎస్తేరు ఆనంద కుమారి దంపతులు స్ఫూర్తి ఫౌండేషన్ వారు పేద విద్యార్థుల కొరకు తలపెట్టిన ఒక పలక ఒక బలపం ఒక పుస్తకం కార్యక్రమానికి స్పందించి తమ వంతు సహాయంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని విద్యార్థులకు అందించమని 100 నోట్ పుస్తకాలు ను బుదవారం ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు కి అందించడం జరిగింది ఒక విద్యార్థికి ఒక పలక బలపం పుస్తకం చాలా అవసరం అలాంటి అవసరమైన పుస్తకాలు కొనుక్కోడానికి ఇబ్బంది పడకూడదని, అంబేద్కర్ భావాలు కలిగిన వ్యక్తిగా ప్రార్థించే పెదవులు కన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే మదర్ థెరిస్సా మాటలకు నిదర్శనంగా సహృదయంతో స్ఫూర్తి ఫౌండేషన్ ద్వారా ఒక మంచి కార్యక్రమానికి సహాయం చేస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందని తెలిపారు ఇలాంటి గొప్ప సహాయాన్ని అందించిన వేము రమేష్, ఎస్తేరు ఆనంద కుమారి దంపతులకు స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ శ్రీవ్యాల్ ప్రతినిధి వరకా రామారావు వాలంటీర్లు కృతజ్ఞతలు తెలియజేశారు.

## విష జ్వరాల నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలి

**-గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలి.**
**-పారిశుద్ధ్యానికి నిధులు కేటాయించాలి, -సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం**



వైరాసూర్యమేజర్ న్యూస్ః- వర్షాకాలంలో గ్రామీణ ప్రాంతాల్లో వేగంగా విస్తరిస్తున్న విష జ్వరాలను అరికట్టేందుకు ప్రభు త్వం తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రతి గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రత్యేక నిధులు కేటాయిం చడంతోపాటు వైద్య శిబిరాలు నిర్వహించాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. అశుద్ధ నీటి నిల్వలు, మురుగునీటి ప్రవాహం, చెత్త బస్తీల అభివృద్ధి లోపం వల్ల డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి జ్వరాలు విస్తరిస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు తీవ్రమైన అనారోగ్యానికి గురవుతున్నారని, ఇప్పటికైనా ప్రభు త్వం జోక్యం చేసుకుని ఆరోగ్య రక్షణకు ముందు చర్యలు తీసుకో వాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతంతో పా టు, ప్రతి గ్రామంలో వైద్య శిబిరాలు నిర్వహించి, ప్రజలకు అవసరమైన మందులు, పరీక్షలు, వైద్య సలహాలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ఆరోగ్య సిబ్బందిని గ్రామాలలో ఏర్పాటు చేసి, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రజల ఆరోగ్యాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేయరాదు" ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం స్పష్టం చేశారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**-అనుమానాస్పద మృతి గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు, -మృతదేహాన్ని సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు**

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ గుర్తుతెలియని మృతదేహం లభ్యమైన సంఘటన సత్తుపల్లి మండలం రుద్రాక్ష పల్లి శివారులో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. సత్తుపల్లి మండలం కాకర్లపల్లి, రుద్రాక్ష పల్లి గ్రామ శివారు లో రోడ్డు ప్రక్కన వాగులో గుర్తుతెలియని మృతదేహాన్ని వాహన దారులు, స్థానికులు గుర్తించిపోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై ప్రదీప్ పోలీసులు సిబ్బంది తో కలిసి మృతదేహాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు, అనుమానాస్పద మృతి గా కేసు నమోదు చేసి మృతుడు స్థానికుడా లేక ఇతర ప్రాంతాలకు చెందిన వాడ, హత్య, ఆత్మహత్య, అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు, ఇప్పటివరకు మృతుడి ఆచూకీ లభించకపోవడంతో మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సత్తుపల్లి ప్రభుత్వా సుపత్రికి తరలించారు.,.

## భద్రత ప్రమాణాలు పాటించాలి

**-బాలికల హాస్టల్‌ను తనిఖీ చేసిన తాహసీల్**





పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్..... బాలికల హాస్టల్లో భద్రత ప్రమాణాలు పాటించాలని తాసిల్దార్ సూర్యనారాయణమూర్తి సూచించారు. పెనుబల్లి మండల కేంద్రంలోని బాలికల హాస్టల్ ను బుధవారం తాహసీల్దార్ యస్ వి నారాయణ మూర్తి తనిఖీ చేశారు. హాస్టల్ లో ఎంతమంది బాలికలు ఉన్నారు. సమస్య లు ఉన్నాయా అని వార్డెన్ తిరుపతమ్మ ను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ లో మొత్తం 115 మంది ఉన్నట్లు వార్డెన్ తెలిపారు. విద్యార్థునులకు వసతి, భోజనం, బాత్రుమ్ లు పరిశీంచారు. వర్షాకాలం కావటం తో సీజనల్ వ్యాధులు శోకకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అనునిత్యం బాలికలకు భద్రత కల్పించాలని అన్నారు. కష్ట పడి చదువుకుని ఉన్నత చదువులు చదివి మంచి పేరు ప్రఖ్యాతులు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సక్కు, సిబ్బంది నాగమణి, రాదా మౌలాలి పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట తప్పని మంత్రి పొంగలేటి....





కూసుమంచి సూర్య మేజర్ మేజర్ న్యూస్... గతంలో కూసుమంచి మండల కేంద్రంలో 11 కే వీ లైన్ల వల్ల ఎన్నో ప్రమాదాలు జరిగాయి గతంలో ఉన్న మాజీ శాసనసభ్యులకు విన్నవించుకున్న పట్టించుకున్న దాఖలాలు లేవుకానీ ఇందిరమ్మ రాజ్యంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా నివాస గృహాల పై ఉన్న 11 కేవీ విద్యుత్తు లైన్లు మార్పు...దాదాపు 80% పూర్తి ఆగస్టు నెల పనులు పూర్తి చేస్తాన్నన విద్యుత్ శాఖ అధికారులుపాలేరు నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయా గ్రామాలకు పర్యటనలో భాగంగా ఇళ్ల (నివాస గృహాల పై) ఉన్న 11 కేవీ విద్యుత్తు లైన్ల వల్ల గతంలో ఎంతోమంది గాయపడటం అలాగే మృతి చెందడం జరిగిందని ఈ విషయాన్ని ఆయా గ్రామాల నాయకులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయినటువంటి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి విన్నవించుకోగా వారు స్పందిస్తూ గ్రామాలలో ఇళ్లపై ఉన్న 11 కేవీ విద్యుత్ లైన్లను మార్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఇచ్చిన హామీ మేరకు పాలేరు నియోజకవర్గం లోని ఆయా గ్రామాలకు సంబంధించిన 11 కేవీ విద్యుత్ లైన్లు మార్చుటకు స్థానిక శాసనసభ తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణ సమాచారం శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు రీజియన్ పి డి సి ఎల్ కు సుమారుగా 9 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది.నియోజకవర్గ వ్యాప్తంగా గత 4 నెలలుగా విద్యుత్ శాఖ అధికారులు నివాస గృహాలపై ఉన్న 11 కేవీ విద్యుత్ లైన్లు మార్చుట...అవసరమైన చోట కొత్తగా స్తంభాలు విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయుటనియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 80% పనులు పూర్తి...ఆగస్టు నెల చివరి కల్లా పనులు పూర్తి చేస్తాం అంటున్న విద్యుత్ శాఖ అధికారులుమా సమస్యను విని ఆ సమస్య పరిష్కారానికి అవసరమైన నిధులు మంజూరు చేసి ఆ పనులు పూర్తయ్యే విధంగా చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి నియోజకవర్గ ప్రజలు రుణపడి ఉంటామని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అభివృద్ధి పనుల భూ సేకరణ స్పీడ్ అప్ చేయాలి....



**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-రిటైనింగ్ వాల్ భూ నిర్వాసితులకు కేటాయించే లే- ఔట్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి**
**-రోప్ వే నిర్మాణానికి అవసరమైన స్థలం పర్యాటక శాఖకు బదిలీ చేయాలి,- కలెక్టరేట్ లో మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, జాతీయ రహదారులు, ఖమ్మం ఖిల్లా రోప్ వే వంటి అభివృద్ధి పనుల భూసేకరణ అంశాలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు అవసరమైన భూ సేకరణ స్పీడ్ అప్ చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్, మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, జాతీయ రహదారులు, ఖమ్మం ఖిల్లా రోప్ వే వంటి అభివృద్ధి పనుల భూ సేకరణ అంశాలపై బుధవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు .మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు, అవసరమైన భూ సేకరణ తదితర అంశాలను అధికారులు వివరించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ వర్కింగ్ మ్యాప్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఖమ్మం రూరల్, అర్బన్ మండలాల్లో రైతులు అంగీకరించిన స్థలం, ప్రభుత్వ పట్టా భూముల్లో పనులు వేగవంతం చేయాలని అన్నారు. రైతుల పొలాలకు ప్రత్యామ్నాయంగా ప్లాట్ లను కేటాయిస్తున్నామని అన్నారు. రైతులకు అందించే లేఔట్ ప్లాట్ లలో అంతర్గత రోడ్లు, స్ట్రీట్ లైట్ , విద్యుత్ సరఫరా పనులు వేగవంతం చేయాలని అన్నారు. రైతులకు లేఔట్ లో జరిగే అభివృద్ధి పనులు చూపించి రిటైనింగ్ వాల్ నిర్మాణానికి భూములు స్వచ్ఛందంగా అప్పగించేలా కృషి చేయాలని అన్నారు. లేఔట్ లో 10 మీటర్ల బ్రిడ్జి నిర్మాణం పనులకు డిజైన్ ఫైనల్ చేయాలని అన్నారు. హైదరా బాద్ లోని ప్రైవేట్ లేఔట్ తరహా లో మన లేఔట్ అభివృద్ధి చేయా లని, ఈ పనులు ఎప్పుడు పూర్తి అవుతాయో స్పష్టమైన గడువు నిర్దేశించాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం రోప్ వే నిర్మాణానికి అవసరమైన స్థలం సేకరణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. లబ్దిదారులకు ప్రత్యామ్నా యంగా వైద్య కళాశాల సమీపంలో ప్లాట్ లను ఇస్తున్నామని, అక్కడే హై వే కూడా వస్తుందని, మంత్రి చేతుల మీదుగా పట్టాల పంపిణీ ఏర్పాట్లు చేయాలని అన్నారు. పట్టాల పంపిణీ తరువాత వెంటనే పర్యాటక శాఖకు స్థలం బదలాయించాలని అన్నారు. జాతీయ రహదా రుల నిర్మాణం కోసం అవసరమైన భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జాతీయ రహదారుల ఎంట్రీ, ఎగ్జిట్, సర్వీస్ రోడ్ల నిర్మాణం జరగాలని అన్నారు. ఈ సమా వేశంలో నీటి పారుదల శాఖ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, నేషనల్ హైవే మేనేజర్ దివ్య, ఖమ్మం అర్బన్, రూరల్ తహసీల్దార్లు సైదులు, రాంప్రసాద్, అధికారులు, పాల్గొన్నారు.





# గంజాయి సేవించు ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



ఇన్స్పెక్టర్ టి. శ్రీహరి ఆధ్వర్యంలో ఎస్సై పి. ప్రదీప్ మరియు సిబ్బంది పెట్రోలింగ్ వెహికల్ చెకింగ్ చేస్తుండగా సత్తుపల్లి కాకర్లపల్లి రోడ్ లో అయ్యగారిపేట పెద్దమ్మతల్లి గుడి దగ్గర వాహనాలు తనిఖీ చేస్తుండగా కాకర్లపల్లి వైపు నుండి ఇద్దరు వ్యక్తులు మోటార్ సైకిల్ పై వస్తూ వాహన తనిఖీ చేయు పోలీస్ వారిని చూసి పారిపోవుటకు ప్రయత్నించగా పోలీసు వారు పట్టుకొని ఇద్దరు వ్యక్తులను విచారించగా 285 గ్రాముల గంజాయి, గంజాయి తాగే మట్టి గొట్టం, ఒక మోటార్ సైకిల్, ఒక సెల్ ఫోను పంచుల సమక్షంలో స్వాధీనపరుచుకున్నారు. ఇద్దరు వ్యక్తులు మాకు గంజాయి తాగటం అలవాటు కలదు అని ఇదే సందర్భంలో షేక్ మస్తాన్ అనే వ్యక్తి గంజాయి తాగటం అలవాటు ఉండి అతని వద్ద గంజాయి అయిపోవడంతో తన మటన్ షాపుకు ఎప్పుడు మటన్ కొనడానికి వచ్చే పాండ్ల చెన్నారావుని గంజాయి గురించి అడగగా అతను ఒరిస్సా వెళితే గంజాయి దొరుకుతుంది అని చెప్పగా, మస్తాను అతను ఇద్దరు కలిసి మోటార్ సైకిల్ వేసుకుని ఒరిస్సా రాష్ట్రం మోటు గ్రామంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి వద్ద ఒక కేజీ గంజాయిని 6000 కు కొనుగోలు చేశారు. అట్టి గంజాయిలో 100 గ్రాములు చెన్నారావుకి ఇచ్చి పంపి మిగిలినది ఉంచుకున్నాడు. చెన్నారావు కి గంజాయి అయిపోయిన తర్వాత మస్తాన్ దగ్గరకు వచ్చి ఒక ప్యాకెట్ వెయ్యి రూపాయలకు కొనుగోలు చేశాడు. మళ్లీ అతనికి గంజాయి తాగాలనిపించినప్పుడల్లా ఇద్దరూ కలిసి బయటకు వెళ్లి గంజాయి తాగడం చేస్తుండే వాళ్ళు అదేవిధంగా గంజాయి తాగటానికి అయ్యగారి పేట ఊరు బయటకు మోటార్ సైకిల్ పై వెళుతుండగా పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి కేసు నమోదు చేసి మస్తాన్, చెన్నారావు లను రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపడం జరిగినది.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా విజయవాడ వాసిని అప్పగించిన అన్నం సేవా ఫౌండేషన్

**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):**



విజయవాడకు చెందిన కుక్కమూడి రవికుమార్ ఏప్రిల్ నెల 17వ తేదీన విజయవాడ నుండి ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలలో బంధువులను చూడడానికి వచ్చి మతిస్థిమితం కోల్పోయి ఏటో వెళ్లిపోయినాడు బంధువులు ఎంత వెతికినా ఖమ్మంలో తన ఆచూకీ దొరకగా కుమారుడైన బాబురావు ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో తండ్రి కుక్క ముడి రవికుమార్ ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల నుండి మిస్సింగ్ అయినట్లు ఏప్రిల్ 17 ,2025 న కంప్లైంట్ ఇచ్చి ఉన్నాడు ఖమ్మం టూ టౌన్ పోలీసులు కుటుంబ సభ్యులు ఎంత వెతికినా రవికుమార్ ఆచూకీ దొరకలేదు జూలై 30 వ తేదీ (బుధవారం) ,ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం పొన్నెకల్ గ్రామ పరిసర ప్రాంతాల్లో గుర్తుతెలియని 50 సంవత్సరాల మగ వ్యక్తి మాసిన బట్టలతో నడవలేని స్థితిలో చెత్తకుప్పల్లో తిరుగుచుండగా గమనించిన పొన్నెకల్లు క్రాస్ రోడ్డుకు చెందిన మాలోతు మున్నా నాయక్ కుటుంబ సభ్యులు చేరదీసి ఆకలి తీర్చి తదుపరి ఖమ్మం నగరంలో ఉన్నటువంటి అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావుకి సమాచారం స్పందించిన అన్నం శ్రీనివాసరావు సదరు వ్యక్తి ఫోటోలు పంపించమనగా మాల తోమన్నా నాయక్ కుటుంబ సభ్యులు మతి చెంచలేని వ్యక్తి ఫోటోలు పంపగా ఇట్టి ఫోటోలను విజయవాడకు చెందిన ఏప్రిల్ నెలలో మా కుటుంబ సభ్యుడి తప్పిపోయినదని అన్నం ఫౌండేషన్ కి వచ్చి తన ఫోటోను వివరాలు చెప్పి సెల్ ఫోన్ నెంబర్ ఇచ్చి ఇవ్వగా విజయవాడ వారికి ఫోటోలు పంపగా మా వాడే అని గుర్తుపట్టినారు ఖమ్మం నుండి అన్నం ఫౌండేషన్ అన్నం ఫౌండేషన్ అంబులెన్స్ లో పొన్నెకల్ క్రాస్ రోడ్డుకు వెళ్లి సదరు గుర్తు తెలియని మతి స్థిమితంలేని వ్యక్తిని చేరదీసి ఖమ్మం అన్నం ఫౌండేషన్ కి తరలించి తరలించి సపరేరు చేసి కొత్త వస్త్రాలు ధరింపజేసి ఆకలి తీర్చి తన కుటుంబ సభ్యులైన విజయవాడ వారికి సమాచారం ఇవ్వగా కుటుంబ సభ్యులు విజయవాడ నుండి ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్కు రాగా టూటౌన్ సీఐ బి బాలకృష్ణ సమక్షంలో రవికుమార్ను కుమారుడు బాబురావుకి బంధువులకి అప్పగించడం జరిగినది. ఈ సందర్భంగా టూటౌన్ సిఐ కుటుంబ సభ్యులు అన్నం ఫౌండేషన్ సేవలను కొనియాడినారు

## రెండు ఇసుక ట్రాక్టర్ల సీజ్

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్ ):**

ఆంధ్రా నుంచి తెలంగాణ ప్రాంతానికి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను బుధవారం బోనకల్ పోలీసులు సీజ్ చేశారు. ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి నుండి బోనకల్ మండలం గోవిందాపురం (ఏ) గ్రామం మీదుగా తరలిస్తుండగా వత్సవాయి పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఇసుక ట్రాక్టర్ అక్రమార్కులకు, పోలీసులకు మధ్య వాగ్వివాదం జరిగింది. ఈ క్రమంలో బోనకల్ పోలీసులు రంగ ప్రవేశం చేసి ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కు తరలించారు. విచారణ అనంతరం కేసు నమోదు చేయనున్నట్లు ఎస్సై పొదిల వెంకన్న తెలిపారు.



# రోడు దిగితే....ఎక్కలేం!



**వైరా టౌన్(సూర్య న్యూస్):-**

మండల పరిధిలోని పాలడుగు గ్రామ ఎస్సీ కాలనీలో సిసీ రోడ్లు వేయడంతో కాలనీవా సులంతా సంతోషి ంచారు.తీరా ఇరువైపులా మొరంతో రహదారికి సమాంతరంగా సైడ్ బర్మ్ వేయకపోవడంతో బాటసారిలకు,వాహనదారులకు ప్రమాదకరంగా మారాయి. కాలనీలో వేసిన సిసీ రోడ్లన్నీ ఇదే తీరుతో కనిపిస్తున్నాయి.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకుని కాలనీలో వేసిన సిసి రోడ్లు అన్నిటికీ మొరం పోయించి సమస్యలు పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# బోలోరో వ్యాన్ ఢీకొని వ్యక్తి మృతి...

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

మండల పరిధిలోని జమలాపురం గ్రామ శివారులో..రోడ్డు ప్రమాదం జరిగి వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. ఎర్రుపాలెం ఎస్సై రమేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ... మైలవరం గ్రామానికి చెందిన కంచెన శేఖర్ జమలాపురం స్వామి వారి దర్శనానికి వచ్చి తిరిగి వెళ్తున్నాడు. దర్శనం అనంతరం భార్య - కుమారుడు ట్రాక్టర్ పై వెళుతున్నారు. కుమారుడు ఏడుస్తున్నాడని భార్య ఫోన్ చేయడంతో తిరిగి రిటన్ వచ్చే సమయంలో అటువైపు వస్తున్న బోలోరో వ్యాను అతివేగంగా వచ్చే ఢీ కొట్టింది. అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఎరుపాలెం పోలీసులు తండ్రి సుబ్రహ్మణ్యేశ్వర రావు ఫిర్యాదు మేరకు ఎరుపాలెం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# .గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించేంతవరకు పోరాటం

-గ్రామీణ వైద్యులపై టి జీఎంసీ దాడులను ఆపాలి

-ఆగస్టు 7న గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా జనరల్ బాడీ సమావేశం

-మారెమ్మ తల్లి దేవాలయం వద్దగల జస్వంత్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో సమావేశం ఏర్పాటు

-ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని మండలాల సభ్యులు హాజరై విజయవంతం చేయాలి

-సీజనల్ వ్యాధులపై ఆర్ఎంపీలకు శిక్షణ, -గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

మారుమూల గ్రామాలలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ప్రాథమిక వైద్య సేవలు అందించే గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం గుర్తింపు ఇచ్చేంతవరకు ఉద్యమం చేస్తామని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఖమ్మంలోని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో ఆగస్టు ఏడో తేదీన ఖమ్మం పట్టణ సమీపానగల రెడ్డిపల్లి గ్రామంలోని మారెమ్మతల్లి దేవాలయం వద్ద గల జస్వంత్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరుతూ అన్ని మండల అధ్యక్షులతో జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారపు వెంకటాచారితో కలిసి సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్ఎంపీలు ఎండనకా పగలనకా మారుమూల గూడాలు తండాలు,గ్రామాలలో ఉండి పేద ప్రజలకు ప్రాథమిక వైద్యం అందించి జీవిస్తున్న ఆర్ఎంపీలను వైద్యం చేయకుండా అడ్డుకొని నకిలీ వైద్యులని ముద్ర వేసి కేసులు నమోదు చేయటం వెంటనే మానుకోవాలని టి జిఐఎం సి డాక్టర్లకు సూచించారు. ప్రతిరోజు రాష్ట్రంలోని ఏదో ఒక ప్రాంతంలో ఇలానే టిజి ఐ ఎం సి డాక్టర్ల ఆధ్వర్యంలో దాడులు చేసి ఆర్ఎంపీలపై కేసులు నమోదు చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు





.గ్రామీణ వైద్యులకు గుర్తింపునిచ్చి చట్టబద్ధత కల్పించాలి

**ుప్రముఖ న్యాయవాది సుగుణ రావు**

దాదాపు నాలుగు దశాబ్దాలు పైగా గ్రామాలలో ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులకు చట్టబద్ధత కల్పించి ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలని ప్రముఖ న్యాయవాది మేకల సుగుణారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ వర్షాకాల సీజన్లో వచ్చే సీజనల్ వ్యాధులపై ఖమ్మం పట్టణానికి చెందిన ప్రముఖ వైద్య నిపుణులచే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా గ్రామీణ వైద్యులు సద్వినియోగం చేసుకొని ఈ మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంక్షేమ సంఘం జిల్లా నాయకులు ఎన్ సుదర్శన్,దొడ్డ పోల్ రాజు, గరిడేపల్లి వెంకటరామయ్య, కట్ట వెంకటేశ్వర్లు,నెమలికొండ మణికుమార్, సురేందర్, మురళి,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల ఆర్థిక సహాయం మంజూరు

## -పత్రాలను లబ్ధిదారులకు అందించిన కార్పొరేటర్ శ్రీమతి కన్నం వైష్ణవి





**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

46వ డివిజన్ లోని ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల ఆర్థిక సహాయం మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ వారి ఇళ్లకు వెళ్లి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారి ఆదేశానుసారం మా డివిజన్ పరిధిలోని 16 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పత్రాలను అందజేయడం జరిగిందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకం వర్తింపజేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల గారు సూచించారని, దాని ప్రకారం సంక్షేమ పథకాలు అర్హులైన అందరికీ అందేలా చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజారంజకమైన పరిపాలన కొనసాగిస్తూ పేద ప్రజల సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని, అందరూ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని వారు కోరారు. గూడు లేని ఎందరో నిరుపేదలకు ఈ పథకం ద్వారా లబ్ధిచేకూరుతుందని వారు తెలిపారు. ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే వారికి కూడా అతి త్వరలో అందిస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, ఓబీసీ నగర అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దయ్యాల నాగేశ్వరరావు, తొగరు భాస్కర్, మరాటి భీరేష్, తుపాకుల మధు, శనిగరం ఉప్పలయ్య, గోనెల రవిశంకర్, వట్టి కూటి ఉమా, ఊటుకూరి ఆంజనేయులు, సెల్వం జ్ఞానేశ్వర్, చల్లా రమేష్, కర్రీ వినోద్, తుల్మా శ్రీను , కొత్తపల్లి రామకృష్ణ, బొల్లక్క శ్రీను, గోనెల సునీత, నీలం రాధిక, వార్డు ఆఫీసర్ ఉపేందర్, లబ్ధిదారులు పాల్గొన్నారు

# ప్రజలకు సేవ చేయటమే జె ఎస్ ఆర్ ట్రస్ట్ లక్ష్యం

## -ట్రస్ట్ అధినేత జాస్తి శ్రీనివాసరావు

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జూలై 30 :**

మునిసిపాలిటీ కార్మికులకు దుస్తులు పంపిణీ పాఠశాలలో విద్యార్థులకు మంచినీటి సౌకర్యార్థం కై రూ 20 వేల విలువగల మినరల్ వాటర్ కూలర్ ను వితరణ చేశారు జె ఎస్ ఆర్ ట్రస్ట్ అధినేత జాస్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్మికులకు సిబ్బందికి విలువైన దుస్తులు పంపిణీ చేశారుఇంకనూ ఎన్ఎస్పి క్యాంపు సమీపానగల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం రూ 20 వేల విలువ గల మంచినీటి సౌకర్యార్థం కూలింగ్ వాటర్ ప్లాంట్ ను



అందజేశారు. ఇంకనూ అంబేద్కర్ నగర్ వృద్ధులకు పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. కప్పల బంధం గ్రామంలో 70 మంది మహిళలకు దుస్తులు కూడా పంపిణీ చేశారు. విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జె ఎస్ ఆర్ ట్రస్ట్ అధినేత పలు రకాలుగా అందిస్తున్న సేవలు గాను మున్సిపాలిటీ కార్మికులు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కాకర్ల రంగారావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు పోట్రు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**





నగరంలోని ప్రకాష్ నగర్ లో గల పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ, పని తీరు పరిశీలించారు. రోడ్ల మరమ్మ త్తులు, వర్షాలతో దెబ్బతిన్న సీసీ కెమె రాలను వెంటనే పునరుద్ధరించాలని సూచించారు. నేరాల నియంత్రణలో కీలకంగా పనిచేస్తున్న సీసీ కెమెరాల ఏర్పాటు పై పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.

# రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన హొంగార్డు కు 15 లక్షల భీమా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

గత ఏడాది నవంబర్ లో విధులకు వెళ్తున్న ఖమ్మం యూనిట్ కు చెందిన హొంగార్డు బాణాల రామచారి కి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రముగా గాయపడి తన కాలు కోల్పోయాడు.. ఈ నేపథ్యంలో యాక్సెస్ బ్యాంక్ సాలరీ అకౌంట్‌తో వచ్చే ప్రయోజనాలు మరియు ప్రమాద బీమా సొమ్ము రూ. 15 లక్షల చెక్కును పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా హొంగార్డు కు అందజేశారు. కాలు కోల్పోయి ఇంటి వద్దనే ఉంటున్న హొంగార్డు కుపోలీస్ కమిషనర్ సూచనలతో వైరా ఎస్ఐ రామారావు చొరవ తీసుకుని విజయవాడ కు చెందిన స్వచ్ఛంద సేవకుడు, రిటైర్డ్ విద్యుత్ శాఖ ఉద్యోగి శ్రీనివా సరావు గారి ఆర్థిక సహాయంతో ఇటీవల అదునాతన కృత్రిమ కాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారిని పోలీస్ కమిషనర్ అభినందించారు. ఆర్ Acp సుశీల్ సింగ్, హొమ్ గార్డ్ Ri సురేష్, వైరా Si రామారావు , హొంగార్డ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బంక శ్రీను, CC. వెంకటేశ్వర్లు, డి రవిబాబు, సిహెచ్ నాగరాజు, డి రమేష్, రహీమ్, జి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసిన ఎమ్మెల్యే మట్టా దంపతులు



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వాటర్స్ నందు తెలంగాణ రాష్ట్ర అర్ అండ్ బి శాఖ మరియు సినిమాటోగ్రాఫి శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ కలుసుకొని సత్తుపల్లి నియోజకవర్గం లోని పలు అభివృద్ధి కార్యక్రమాలు గురించి వారితో చర్చించినారు.

# విద్యార్థులకు అంటువ్యాధులు కుండా చర్యలు తీసుకోవాలి

**-వసతి గృహాల్లో వైద్య శిబిరాల ఏర్పాటు**

**-అడిషనల్ డిఎంహెచ్ఓ సైదులు**

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**





మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా అదనపు వైద్య అధికారి సైదులు కొత్తగూడెం డివిజన్ పరిధిలోని ప్రభుత్వ వైద్యులతొ సమావేశమైయ్యారు.ప్రభుత్వం చేపట్టిన రాష్ట్రీయ బాల స్వత్ కార్యక్రమంలోని అంశాలను తెలిపారు. డిఎంహెచ్ఓ డాక్టర్ సైదులు మాట్లాడుతూ కొత్తగూడెం డివిజన్ పరిధిలోని ఆశ్రమ, గురుకుల పాఠశాలలు,వసతి గృహాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చెయ్యాలని డాక్టర్ లను ఆదేశించారు. వర్షాకాలంలొ వచ్చే సీజనల్ జ్వరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇళ్ల పరిసర ప్రాంతాల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా జాగ్ర త్తలు తీసుకోవాలని,విష జ్వరాలు ప్రబలకుం డా వ్యాధులలపై ప్రజలకు అవగాహన కల్పించా లని సూచిం చారు. సంక్షేమ వసతి గృహాలు,గిరిజన ఆశ్రమ పాఠశాలలు,కేజీబీవీ విద్యాలయాల్లో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థులకు అంటూ రోగాలు వ్యాపించకుండా వైద్యులు వైద్య కేంద్రాలను ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించాలన్నారు. విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై పలు సూచనలు చేయాలని తెలిపారు.
అంగన్వాడి సిబ్బందితో కలిసి పిల్లల పెరుగుదల, ఆరోగ్యం, పోషకాహార లోపంతో బాధపడే పిల్లలను గుర్తించి వారిని ఎన్ ఆర్ సి కేంద్రాలకు పంపడం చెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలొ మండల వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తేజస్విని, సిహెచ్ఓ రామకృష్ణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య సమస్యలు పరిష్కరించండి- సిపిఎం..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్)-**



మండల కేంద్రంలో పారిశుద్ధ్య సమస్యలు పరిష్కరించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పిట్టల అర్జున్ రావు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జంగిలి వెంకటరత్నం తో కలిసి ఎంపీడీవో కావూరి మహాలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నపురెడ్డిపల్లి పంచాయతీ లోని పలు కాలనీలను సందర్శించామని, పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్య సమస్యలు ఉన్నాయని, రోడ్డుపై మురుగనీరు నిలవడంతో ప్రజలు రోగాల బారిన పడే అవకాశము ఉందని, వీధి లైట్లు వెలగడం లేదని, పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టడం లేదని, గ్రామంలోని అన్ని కాలనీలలో చెత్త సేకరణ చేయట్లేదని, గ్రామానికి రెగ్యులర్ కార్యదర్శి లేకపోవడం వలనే గ్రామంలో పారిశుద్ధ్యం లోపించిందన్నారు. వెంటనే గ్రామ పంచాయతీ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం పేర్కొన్నామన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపనలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**-లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపిన సుమంత్,హరీష్ కుమార్**

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)-**





మండలంలోని గుండెపుడి గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమంలో జిల్లా యువజన నాయకులు దుద్దుకూరి సుమంత్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కంచర్ల హరీష్ కుమార్ పాల్గొన్నారు. లబ్దిదారులతొ కలసి ఇందిరమ్మ భూమి పూజలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను పరిగణలోకి తీసుకుని ఇళ్ల నిర్మాణం చేపట్టాలని, ఇతర సందేహాలుంటే అధికారులకు తెలిపి వారి సూచనలను పాటించాలని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియ నిరంతరమైందని, విడతల వారిగా అర్హులైన ప్రతి పేదవాడికి పిల్లలు మంజూరు చేయడం జరుగుతుందని, తమకు రాలేదని ఎవరు ఆందోళన చెందవద్దని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లను అందివ్వాలనె దృఢ సంకల్పంతో ఉన్నారని, వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కృషితో అతి త్వరలోనే రెండవ విడత ఇళ్ళు అందివ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. కావునా ప్రజలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి పూర్తి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ కళ్యాణపు నరేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గోగుల వెంకటేశ్వర్లు,గ్రామ పార్టీ నాయకులు భూక్య నరసింహారావు, బానోత్ హనుమ తదితరులు పాల్గొన్నారు.

# పీసా గ్రామసభ వాయిదా....



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**

మండల పరిధిలోని పెద్దిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో మద్యం షాపుల నిర్వహణకు బుధవారం రైతు వేదికలో ఏర్పాటు చేసిన పీసా గ్రామ సభ వాయిదా వేశామని ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో మద్యం షాపుల ఏర్పాటుకు పీసా గ్రామసభ ఏర్పాటు చేసి ప్రజల అంగీకారంతో తీర్మానం పంపాలని ఉన్నతాధికారులు ఆదేశించడంతో గ్రామసభ ఏర్పాటు చేశామని, ఈ గ్రామ సభకు సరిపోయినంత ఎస్టీ వారు హాజరు కాలేకపోవడంతో కోరం పూర్తి కాలేదని,గురువారం ఉదయం 8 గంటలకు మరలా గ్రామసభ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీరాజ్ అధికారి షేక్ షాబ్నా, కార్యదర్శి నరేష్, ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్ రావు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎలైట్ ఎస్2 నూతన ఫార్మా రిటైల్ అవుట్‌లెట్ ప్రారంభించిన మాజీ ఎంపీ నామ

**-ప్రజలకు అందుబాటు ధరలకు నాణ్యమైన మందులు అందించాలి - మాజీ ఎంపీ నామ**

**-బ్రాండెడ్ కంపెనీ మందులతో పాటు సర్జికల్ ఐటమ్స్ కూడా అందుబాటులో ఉంటాయి కనుక ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు- ఎలైట్ ఎస్2 ఫార్మా మేనేజింగ్ డైరెక్టర్ రేగళ్ల కృష్ణ ప్రసాద్ (కెపి)**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం వైద్య విభాగం సూర్య: మయూరి సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎలైట్ ఎస్2 ఫార్మా హెూల్‌సేల్-రిటైల్ ఫార్మా అవుట్‌లెట్ ను బుధవారం నాడు బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ లోక్‌సభ సభ్యులు నామ నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య, మాజీ డీసీసీబీ ఛైర్మన్ కూరాకుల నాగ భూషణం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు, ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటు ధరలకు నాణ్యమైన మందులు అందించే సంకల్పంతో ఈ ఫార్మా ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఎలైట్ ఎస్2 ఫార్మా డైరెక్టర్ కృష్ణ ప్రసాద్ (కెపి) మాట్లాడుతూ కొత్తగా ప్రారంభించిన ఈ ఔషధ షాప్ ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న మెడికల్ కంపెనీలతో భాగస్వామ్యంగా పని చేస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవల కొరకు మందులు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

ఈ అవుట్‌లెట్‌లో డిస్కౌంట్ మెడిసిన్స్‌తో పాటు, సర్జికల్ మరియు ఆరోగ్య సంబంధిత పరికరాలు కూడా అందు బాటులో ఉంటాయన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా నామ, తాతా మధు, సండ్ర వెంకట వీరయ్య లు షాపులో ఏర్పాటు చేసిన మందుల విభాగాలను పరిశీలించి యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య హాస్పిటల్ లో ప్రముఖ గ్యాస్ట్రో సర్జన్ శ్రీహర్ష మరియు మమత హాస్పిటల్ సూపర్డెం ట్ డాక్టర్ రామ స్వామి, డాక్టర్ వెం కట్ లాలా ఎలైట్ ఎస్2 ఫార్మా సిబ్బ ంది స్వాతి, రఘు ఉపేందర్ పా టు మెడికల్ రీప్ర జెంటీస్ సతీష్, నాగరాజు రవీం దర్, అశోక్ పాల్గొన్నారు .





# గోపిశెట్టిని పరామర్శించిన కాంగ్రెస్ జిల్లా నాయకత్వం



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

ఖమ్మం జిల్లా తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వరావుకు గత నెలరోజుల క్రితం గుండెకు శస్త్రచికిత్స హైదరాబాద్ నందు జరిగింది.. బైపాస్ సర్జరీ చేపించుకొని తిరిగి తన స్వగ్రామం తల్లాడ వచ్చిన విషయం తెలుసపకొని వారి ఇంటికి వెళ్లి పరామర్శించి య్షొగ క్షేమాలు తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు, బీరెడ్డి రమేష్ మరియు కాసిన్ని శ్రీనివాసరావు తదితరులు.. గోపిశెట్టి వెంకటేశ్వరావు త్వరగా కోలుకొని ప్రత్యక్ష రాజకీయాల్లో చురుకుగా పాల్గొన్నాలని అన్నారు..

# స్థానిక పోరులో కాంగ్రెస్ జెండా ఎగరాలి




**- నియోజకవర్గంలో గ్రామపంచాయతీ ఎన్నికలను ఏకగ్రీవం చేసే బాధ్యత కార్యకర్తలదే**

**-ముఖ్య నాయకుల సమావేశంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క**

**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**
రానున్న స్థానిక సంస్థల పోరు లో ప్రతి గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని ఆ పార్టీ సీనియర్ నాయకురాలు, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క అన్నారు. మండలం పరిధిలో మాటూరుపేట లో బుధవారం స్థానిక సంస్థల పోరు పై ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మల్లు నందిని విక్రమార్క మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి గ్రామపంచాయతీలో కాంగ్రెస్ జెండా ఎగరాలని నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. నాయకులంతా సమన్వయంతో కలిసి పని చేయాలన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల పోరు గత పది సంవత్సరాల బిఆర్ఎస్ దొరల పాలనకు, 18 నెలల ప్రజా ప్రభుత్వంలోని కాంగ్రెస్ పాలనకు జరగనున్న పోరు అని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మండలంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల కొరకు 18 నెలల కాలంలో కోట్ల రూపాయల నిధులను మంజూరు చేశారని అభివృద్ధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని తెలిపారు. వంగవీడు గ్రామంలో 600 కోట్లతో లిఫ్ట్ ప్రాజెక్టు, అనేక గ్రామాలకు సిసి రోడ్లు, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు మంజూరు చేయించారన్నారు టిఆర్ఎస్ ప్రభుత్వము 10 సంవత్సరాలలో 7 లక్షల కోట్లు అప్పు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలనలో భట్టి విక్రమార్క ఒడిగడుగులను ఎదుర్కొంటూ ఆర్థిక మంత్రిగా విజయం సాధిస్తున్నారన్నారు. అప్పులను తీర్చుకుంటూ, ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నారన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణము, రేషన్ బియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నా ఆమె నూటికి నూరు శాతం నియోజకవర్గంలో సర్పంచులను గెలిపించుకునే బాధ్యత మన పైన ఉన్నదన్నారు. మాటూరు ట్యాంక్ బండుకు 90 లక్షలు, మధిర ట్యాంక్ బండుకు అదనంగా 6 కోట్లను, నియోజకవర్గంలో అనేక లింకు రోడ్లను కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్, పీసీసీ జనరల్ సెక్రెటరీ నూతి సత్యనారాయణ, కిసాన్ ఖేత్ జిల్లా నాయకులు పుచ్చకాయల వీరభద్రం, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు జిల్లా కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వేజెండ్ల సాయి, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు రంగా హనుమంతరావు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సూరంశెట్టి కిషోర్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ కర్నాటి రామారావు మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వసతి గృహంలో పరిశుభ్రత పాటించాలి

**-మండల విద్యాశాఖ అధికారి.బి.చలపతిరావు**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
ప్రభుత్వ వసతి గృహాలలో పరిశుభ్రత పాటించాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు సూచించారు. మండల కేంద్రంలోని బాలికల వసతి గృహం ను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించారు .వంట గదులు,డైనింగ్ హాలు,స్టోర్ రూమ్,తాగునీటి సరఫరా, టాయిలెట్స్ లను పరిశీలించారు. ఎప్పటికప్పుడు క్లీన్ చేస్తుండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యార్థులు వసతి గృహంలో ఉంటున్నట్లు కాకుండా.. ఇంట్లో ఉన్నట్లు ఫీలింగ్ కలిగేలా పరిసరాలను ఉంచాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. భోజనం లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహం అధికారి. మండల సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## గోకవరం గ్రామ శాఖ అధ్యక్షులుగా వినోద్ కుమార్

**- కార్యదర్శిగా గుగులోత్ నాగేశ్వరరావు**



**కల్లూరు జులై30(సూర్య న్యూస్):**
కల్లూరు మండలం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహిస్తున్నారు. గోకవరం గ్రామపంచాయతీ గ్రామ శాఖ ఎన్నికలు మంగళవారం గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుమ్మడి రామారావు, కాసియా, నల్లగట్ల జములయ్య, విజయనిర్మల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ధర్మసోత్ వినోద్ కుమార్, ఉపాధ్యక్షులుగా లకావత్ కృష్ణ, కార్యదర్శిగా గుగులోతు నాగేశ్వరరావు, ప్రచార కార్యదర్శిగా గుగులోతు సీతారాం, కోశాధికారిగా మారుతి కృష్ణ, కార్యవర్గ సభ్యులుగా 20 మందిని ఎన్నుకోశాఖ అధ్యక్షులుగా అవకాశం కల్పించిన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎవరికి సీటు ఇచ్చిన వారి గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని, ప్రభుత్వం ఇస్తున్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు,సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల ఆకస్మిక తనిఖీ

**- రైతులకు అందుబాటులో యూరియా**

**- జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య**



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
మండలంలోని పలు ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య, మధిర వ్యవసాయ సహాయ సంచారకులు స్వర్ణ విజయ్ చంద్ర లు బుధవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఎరువుల డీలర్ల వద్ద స్టాక్ రిజిస్టర్, ఫార్మర్ సేల్ రిజిస్టర్, బిల్ బుక్, ఇన్వాయిస్ లను పరిశీలించారు. దుకాణాల ముందు స్టాక్ బోర్డులను తప్పనిసరిగా డిస్ ప్లే చేయాలని డీలర్లకు సూచించారు. అనంతరం మండలంలోని పత్తి, పెసర పంటలను పరిశీలించారు. పత్తి పంటలో రసం పీల్చే పురుగు నివారణకు ఇమిడా క్లోప్రిడ్ 0.5 మి.లీ. లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. అదేవిధంగా పెసర పంటలో పొగాకు లద్దె పురుగు నివారణకు క్లోరి పైరిఫాస్ 2 మి.లీ. లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. రైతులందరూ నానో యూరియా వాడటం వలన పంట ఉత్పత్తి తో పాటు ఉత్పాదకత పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య మాట్లాడుతూ రైతులకు అవసరమైన యూరియాతో పాటు అన్ని రకాల ఎరువులను అందుబాటులో ఉంచు తున్నామన్నారు. డీలర్లు యూరియా కృత్రిమ కొరత సృష్టించిన ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్, వ్యవసాయ విస్తరణాధికారి షేక్ హుస్సేన్, సహకార సంఘం సీఈవోలు రైతులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి

**ఖమ్మం డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
పారిశుద్ధ్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని ఖమ్మం డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు హెచ్చరించారు. మండలం లోని కోనాయిగూడెం లో బుధవారం పర్యటించారు. పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వర్షాకాలం సీజన్ లో తీసుకోవాల్సిన జాగ్రత్తల ను వివరించారు. ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పై విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ప్రతీ ఇంటిని సందర్శించి నిల్వ ఉన్న నీటి వలన జరిగే ప్రమాదాలను వివరించాలని సూచించారు.పారిశుద్ధ్యం పై అధికారులు నిత్యం పర్యవేక్షణ చేయాలని అన్నారు.సిబ్బందితో పనులు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.తాగునీరు కలుషితం కాకుండా చూడాలని అన్నారు. విధుల పట నిరక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు.అనంతరం ఎంపీడీఓ.యం.యర్రయ్య స్థానిక గురుకుల బాలికల పాఠశాలను సందర్శించారు.వంట గదులను పరిశీలించారు. ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి పారిశుద్ధ్యం గురించి వివరించారు. సీజనల్ వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శివ పంచాయితీ కార్యదర్శి వైరం దినేష్ కుమార్, ఏఎన్ఎం పద్మ, ఈజీఎస్ ఎఫ్ఏ తిగుళ్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రవాణాను నిర్మూలించడానికి సహకరించండి

## ఆర్ పి ఎఫ్ సిఐ సురేష్ గౌడ్

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)




మానవ అక్రమ రవాణాను సమూలంగా నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ గౌడ్ పిలుపునిచ్చారు.ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్(ఎయిడ్) సంస్థ పోలీస్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో స్థానిక రైల్వే స్టేషన్ నందు ప్రయాణికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీఐ సురేష్ గౌడ్ మాట్లాడుతూ మానవ క్రమ రవాణా అనేది నానాటికి పెరిగిపోతుందని ఇది ప్రపంచంలోని అతి పెద్ద వ్యవస్థీకృతమైనటువంటి వ్యాపారంగా రూపుదిద్దిందని హెచ్చరించారు. వివిధ మార్గాల ద్వారా ప్రయాణం చేసేటప్పుడు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అక్రమ రవాణా దారులు ఏ రూపంలోనైనా ఉంటారని అపరిచిత వ్యక్తులు ఇచ్చే తినుబండారాలను ఇతర ఏ పదార్థాలను కూడా తీసుకోవద్దని అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే రైల్వే పోలీస్ కు లేదా గవర్నమెంట్ రైల్వే పోలీస్ కు లేదా 139 నెంబర్ కు సమాచారం ఇచ్చి సహాయం పొందాలని తెలిపారు మహిళలు చిన్నపిల్లలు లక్ష్యంగా అక్రమ రవాణా దారులు ఉంటారని కావున ప్రయాణించే సమయంలో వారిని ఒంటరిగా వదిలివేయొద్దని హితవు పలికారుఈ కార్యక్రమంలో ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె శ్రీనివాస్ ఆపరేషన్ ముస్కాన్ టౌన్ టీం ఇన్చార్జి ఎస్సై రామారావు ఆర్పిఎఫ్ ఎస్ఐ అనూష , ఏ హెచ్ టి యు బాధ్యులు ఉదయ్ భాస్కర్ సభ్యులు రాందాస్ రవీందర్ భాస్కర్ రవిచంద్ర కానిస్టేబుల్స్ మదన్మోహన్ రాకేష్ గాంధీ సుభద్ర కృష్ణమోహన్ హరిప్రసాద్ పారాలిగల్ వాలంటీర్లు మాధవి లత పాల్గొన్నారు.

# విజగానంద్ పదిమందికి ఆదర్శం...

## -కమిషనర్‌కి గణ సన్మానం

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)



సక్సెస్ కు మారుపేరుగా నిలిచిన శ్రీరామమడుగువిజయానంద్ అంచలంచెలుగా ఎదుగుతూ పదిమందికి ఆదర్శం గా నిలిచారని 16వ డివిజన్ శ్రీరామ్ నగర్ ప్రాంత ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు.ఖమ్మం పట్టణంలోని మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన విజయానంద్ మొట్టమొదటిగా 1989లో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగంలో చేరి ఇల్లందు,కొత్తగూడెం,పాల్వంచ,వైరా,ఖమ్మం,డోర్నకల్ పలు ప్రాంతాలలో సీనియర్ అసిస్టెంట్,అకౌంటెంట్, మేనేజర్ గా పనిచేశారని ఎన్నో ఒడిదుడుకులు,ఎన్నో కష్టాలు ఎదురుకొని అంచలంచెలుగా ఎదుగుతూ ఒదిగి యున్న గొప్ప వ్యక్తని కొనియాడారు.పలు చోట్ల పనిచేసిన ఎవరికి ఇబ్బంది పెట్టకుండా ప్రజలకు సేవలందించి వివాదరహితుడిగా పనిచేసి ప్రజల మన్నెలను పొందిన గొప్పవ్యక్తి కి పదోన్నతి(ప్రమోషన్)తో మరిపడ బంగ్ల కమిషనర్ గా బాధ్యతలు చేపట్టి కాలని వాసులకే కాకుండా పరిచయం అయిన ప్రతి ఒక్కరికీ ఆదర్శ గా ఉన్నారని 16వ డివిజన్ వాసులు ఈ సందర్భంగా సతి సమేతంగా విజయానంద్ కు అభినందనలు తెలిపి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.అభినందించిన వారిలో మాజీ పోలీస్ అధికారి కే సుబ్బారావు, ఏఎస్ఐ ఎస్కే గౌస్,ఇంటిలిజెన్స్ ఎస్కే జానిమియా,కృషి,సీనియర్ జర్నలిస్ట్ బండారు యలమంద,చెన్నకేశవులు,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీ రెండ వ వార్డు నందు ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపనచేసిన:-పువ్వాళ్ళదుర్గాప్రసాద్

వైరా సూర్య మేజర్ న్యూస్:ు



వైరా మున్సిపాలిటీ పరిది లో ఇందిరమ్మ ఇండ్ల కు శంకుస్థాపనల కార్యక్రమంలో పాల్గొని శంకుస్థాపన చేసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదవాడి సొంత ఇంటి కలను సహకారం చేస్తూ అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు హార్దిక సాయాన్ని అందిస్తూ వారి యొక్క కలను నెరవేర్చడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యం ముందంజలో ఉంటుందని ఇంకా అర్హులైన ప్రతివారికి ఇళ్ళు కేటాయించి వారి యొక్క కలను సహకారం చేయుటలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందంజలోఉంటుందని బుధవారం ఇందిరా మహిళల శంకుస్థాపన కార్యక్రమాన్నినిర్వహించుకుంటున్నల బ్ధిదారులక ు అభినందనలు తెలియజేస్తూ వారిని ఆశీర్వదించినారు.కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ, పొదిల హరినాథ్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, బోళ్ళ గంగారావు, పల్లపు కొండలు, పణితి శ్రీను పమ్మి అశోక్,గజ్జెల్లి వెంకన్న, శీలం చంద్రశేఖర్ రెడ్డి, పల్లపు రమేష్, పల్లపు రాజు, ఓర్స్ గోపి, తదితరులు పాల్గొన్నారు.

# వెంకట బుచ్చి మరణం బాధాకరం..తమ్మినేని



ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్ : ఖమ్మం రూరల్

మండలంలోని మద్దులపల్లి గ్రామానికి చెందిన సీపీఎం సాను భూతిపరుడు వెంకట బుచ్చి గుండెపోటుతో అకాల మరణం చెందడం బాధాకరమని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు.మండలంలోని మద్దులపల్లి గ్రామంలో వెంకట బుచ్చి కుటుంబాన్ని బుధవారం తమ్మినేని పరామర్శించారు.ఈ సందర్భంగా వెంకట బుచ్చి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

కుటుంబ సభ్యులు మనో ధైర్యంతో ఉండాలని పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.ఆనారోగ్యంతో బాధపడుతున్న పార్టీ సభ్యుడు కందుల రామస్వామి ఇంటికి వెళ్లి తమ్మినేని పరామర్శించారు.యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.త్వరగా కోలుకోని ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్,రూరల్ మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి,మద్దులపల్లి,తెల్దారుపల్లి గ్రామ శాఖ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# ఔదార్యం చాటుకున్న మండల బిఆర్ఎస్ పార్టీ నేత, సీనియర్ మాజీ జడ్పిటిసి సభ్యులు డాక్టర్ లక్కినేని రఘు

## -పలు కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ నేతలు

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జూలై 30 :**



మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల కాలంలో అనారోగ్యనికి గురైన కుటుంబ సభ్యులను బుధవారం నాడు బి ఆర్ఎస్ పార్టీ శ్రేణులు పరామర్శించి తగు ఆర్థిక సహాయం అందించారు ముందుగా కల్లూరు శాంతినగర్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త ఖమ్మంపాటి నాగేశ్వరావు ఇటీవల క్రింద జారిపడి వెన్నుముక కు ఆపరేషన్ చేపించుకొని ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను పరామర్శించి ఆర్థిక సహాయం అందించి మనో ధైర్యాన్ని నింపారు అదే విధంగా మధిర రోడ్డులో గల ఏకలవ్య నగర్ కు చెందిన బాలసాని. యశ్వంత్(5) అనారోగ్యం తో మృతి చెందడంతో బాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి తండ్రి సాయి కు ఆర్థిక సాయం అందించి కుటుంబ సభ్యులను ఓదార్చారు,చిన్న కోతమిల్లు ఏరియాకు చెందిన రామడుగు రామాచారి ఇటీవల మోకాలు కు శస్త్ర చికిత్స జరుగుగా ఆయనను పరామర్శించి వారికి వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని నింపి తగు సూచనలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సీనియర్ నాయకులు డాక్టర్ లక్కినేని రఘు బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మాజీ వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం..

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....



మండలంలోని గైగోళ్లపల్లి గ్రామంలో నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం అను కార్యక్రమం ద్వారా పంపిణీ చేసిన వరి సిద్ధి రకం నాట్లు వేస్తున్న వ్యవసాయ క్షేత్రాన్ని మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి నాట్లు వేసేటప్పుడు చివర్లను తుంపడం ద్వారా వరిలో కాండం తొలుచు పురుగు ఉధృతిని అరికట్ట వచ్చని రైతులకు తెలియజేశారు. అనంతరం భాస్వరం కరిగించే బ్యాక్టీరియా ఉపయోగాలను, వాడే విధానాలను రైతులకు తెలియజే శారు. నానో యూరియా మరియు నానో డిఏపి పిచికారి చేయడం వల్ల కలిగే లాభాలను రైతులకు క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారిణి సౌమ్య సాయిరాం రైతులు పాల్గొన్నారు.

# మర్యాదపూర్వకంగా శాసన మండలి చైర్మన్ ను కలిసిన

## కూసుమంచి మాజీ ఎంపీపీ సభ్యులు...



**కూసుమంచి సూర్య న్యూస్ :**

తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ని నల్లగొండ జిల్లా చిట్యాల మండలం ఊరుమడ్ల వారి స్వగ్రామంలో బుధవారం ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు.అనంతరం నియోజకవర్గ సమస్యలు క్షుణ్ణంగా గుత్తా సురేందర్ రెడ్డికి మాజీ ఎంపీపీ సభ్యులు జూకూరు గోపాలరావు క్షుణ్ణంగా వివరించారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గట్టు సింగారం మాజీ సర్పంచ్ చాట్ల పరుశురామ్ తదితరులు ఉన్నారు.

# రాంచంద్రరావుకి పాల్వంచలో ఘన స్వాగతం



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం తొలిసారి పాల్వంచకు వచ్చిన రాంచంద్రరావు ని బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతించారు. పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో, నాయకులు పూలమాలలతో, హర్షధ్వానాలతో రాంచంద్రరావు కి ఆత్మీయంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా పలువురు స్థానిక నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర బీజేపీకి కొత్త అధ్యక్షుడి నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని, రాష్ట్రంలో బీజేపీని బలమైన బలమైన శక్తిగా ఎదుగుతుందని రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమమన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేస్తూ, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, కొత్తగూడెం జిల్లా స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి వైపే మొగ్గుచూపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మాజీ ఎంపీ సీతారాం నాయక్, బిజెపి సీనియర్ నాయకులు జీవికే మనోహర్, కొత్తగూడెం అసెంబ్లీ కన్వీనర్ తిమ్మిరి నరేంద్రబాబు, పట్టణ అధ్యక్షులు రాపాక రమేష్,, ఎస్టి మోర్చా రాష్ట్ర కార్యదర్శి భూక్య రవి నాయక్, పాల్వంచ మండల అధ్యక్షులు పోలోజు క్రాంతి కుమార్, కొత్తగూడెం టౌన్ ప్రెసిడెంట్ శ్రీరామ్ విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం కలెక్టరేట్ ముట్టడి

**టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు**



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం ఆందోళనలే శరణ్యం ఉద్యమ మార్గమని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ.రాంబాబు అన్నారు. ఈ మేరకు బుధవారం విలేకరులతో ఓ ప్రకటనలో మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి (యుఎస్ పిసి) ఆధ్వర్యంలో ఆగస్టు 5 జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. విద్యారంగం సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, పిఆర్సి ప్రకటించి అమలు చేయాలని, పెండింగ్ డిఏలు వెంటనే చెల్లించాలని సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ అమలు చేయాలి. 317 జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులందరినీ వారి వారి సొంత జిల్లాలకు పంపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సర్దుబాటు జీవో 25ను సవరించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల 29 రోజుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలన్నారు. టైం స్కేల్ ఇవ్వాలని, వివిధ గురుకులాల్లో విధులు నిర్వహిస్తున్న గెస్ట్,పార్ట్ టైం అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులకు కనీసం వేతనం ఇవ్వాలని,నూతన జిల్లాలకుడిఈఓ పోస్టులను. ప్రతి రెవిన్యూ డివిజన్ కు డిప్యూటీ ఈవో, నూతన మండలాలకు ఎంఈఓ పోస్టులను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఉద్యోగులకు పీఆర్సీని అమలు చేయాలి



**పెన్షనర్ల బకాయిలు విడుదల చేయాలి**

**యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి**

**విద్యా బోధన,పాఠశాల నిర్వహణ పై అంకితభావం సంఘం చలువే**

**ప్రధానోపాధ్యాయురాలు ఆర్.పద్మావతి....**

**అశ్వారావుపేటరూరల్, సూర్య (మేజర్ న్యూస్ )–** పీఆర్సీ అమలు గడువు దాటి రెండు సంవత్సరాలు గడిచినందున వెంటనే పీఆర్సీ నివేదికను తెప్పించుకుని 1 జులై 2023 నుండి పీఆర్సీ అమలు చేయాలని,2024 మార్చి నుండి ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రభుత్వం చెల్లించాల్సిన పదవీవిరమణ అనంతర ప్రయోజనాలను వెంటనే విడుదల చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి డిమాండ్ చేశారు. బుధవారం అశ్వారావుపేట మండలం నారాయణపురం ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు రామడుగు పద్మావతి ఉద్యోగ విరమణ అభినందన సభ హింది బోధకులు సాయిబాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ వీడ్కోలు సభకు ముఖ్య అతిథిగా హాజరైన చావ రవి మాట్లాడుతూ పద్మావతి 39 సంవత్సరాలుగా అంకితభావంతో పనిచేశారని, పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల ఉన్నతికి కృషి చేశారని,నూతన ఉపాధ్యాయులు పద్మావతిని ఆదర్శంగా తీసుకుని పనిచేయాలని కోరారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం ప్రమాదంలో ఉందని, ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్య గణనీయంగా తగ్గుతుందని, ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రుల్లో విశ్వాసం కలిగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఊరి బడిని కాపాడుకోవాల్సిన అవసరం సమాజానికి ఉందన్నారు. ప్రాథమిక ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించాలని,తరగతి కొక ఉపాధ్యాయుడిని నియమించాలని కోరారు. ఉద్యోగ,ఉపాధ్యాయుల పట్ల గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని,సమస్యల పరిష్కారానికి అనేక పోరాటాలు నిర్వహించాల్సి వచ్చిందని,ఈ ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరిస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. లేకుంటే పోరాటాలకు ఉపాధ్యాయ,ఉద్యోగులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ప్రతినెల రూ 700 కోట్ల బకాయిలు విడుదల చేయాలని నిర్ణయించామని చెప్పారు కానీ గత నెల రూ. 183 కోట్లు మాత్రమే విడుదల చేశారు అని అన్నారు. నిర్ణయించిన ప్రకారం బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గురుకులాల పని వేళలు శాస్త్రీయంగా సవరించాలని, మోడల్ స్కూల్,గురుకుల ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలు ఇవ్వాలని, కేజీ బీవీ,యూఆర్ఎస్,సమగ్ర శిక్ష ఉద్యోగులకు బేసిక్ పే ఇవ్వాలని,డీఈఓ,డిప్యూటీ ఈఓ,ఎంఈఓ,డైట్ లెక్చరర్ ఖాళీలను భర్తీ చేయాలని,గిరిజన సంక్షేమ శాఖలో పండిట్,పీఈటీ పోస్టులు అప్ గ్రేడ్ చేయాలని, నూతన పోస్టులు మంజూరు చేయాలని కోరారు. అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయులకు బదిలీలు,పదోన్నతుల షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలని,సీపీఎస్ రద్దు చేయాలని, 2003 డీఎస్సీ టీచర్లకు పాత పెన్షన్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. బోధన పై శ్రద్ధ,పాఠశాలలు పట్ల అంకిత భావం యూటీఎఫ్ సంఘం చలువే నని పదవీవిరమణ పొందిన, ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి అన్నారు. విద్యార్థులు పట్ల చనువుగా ఉండే ఉపాధ్యాయులు పై వారికి అపారమైన గౌరవమర్యాదలు,ఆదరణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట, దమ్మపేట, చుంచు పల్లి ఎంఈఓ లు పి. ప్రసాదరావు,కే.లక్ష్మి, పి.కృష్ణయ్య, జెడ్పీ హెచ్ ఎస్ అశ్వారావుపేట, అచ్యుతాపురం, గుమ్మడి వల్లి ప్రధానోపాధ్యాయులు పి హరిత, ఎన్.కొండలరావు, షాహీ నా బేగం,తాళ్ళపాటి వీరేశ్వరరావు,యూటీఎఫ్ బాధ్యులు నాయకులు కళ్యాణం నాగేశ్వరరావు, రావెళ్ళ రమేష్, ముడివి క్రిష్ణా రావు, మడకం వెంకటేశ్వరావు, కాపుల హరినాథ్ బాబు హాజరయ్యారు.

## అర్హులను ఇందిరా ఆవాస్ యాప్‌లో నమోదు చేయాలి

**జిల్లా హౌసింగ్ పీడీ రవీంద్రనాథ్..**



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** ఇందిరమ్మ ఇళ్లకు ఎంపికైన అర్హులను ఇందిరా ఆవాస్ యాప్ లో నమోదు చేయాలని జిల్లా హౌసింగ్ పీడీ రవీంద్రనాథ్ సూచించారు. బుధవారం ఆయన ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లకు ఎల్ 1 జాబితాలోని లబ్ధిదారులకు ఇందిరా ఆవాస్ యాప్‌లో నమోదు చేసి మార్కింగ్ ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శులు సూచించారు. యాప్లో నెలకొన్నె పలు సమస్యల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి, ఎంపీఓ షేక్ షాబ్నా, హౌసింగ్ బోర్డ్ ఏఈ రాము, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు, పాల్గొన్నారు.

## రజబ్‌అలీ నగర్‌ను సందర్శించిన మండల విద్యా వనరుల శాఖ అధికారి



**అన్నపురెడ్డిపల్లి, సూర్య(మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని పెద్దిరెడ్డిగూడెం పంచాయతీ మహబూబ్నగర్ గ్రామ సమీపంలో అడవుల మధ్య ఉన్న రజబ్ అలీ నగర్ ను బుధవారం మండల విద్యా వనరుల శాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్, సెంటర్ ఫర్ ఫౌండేషన్ టీం/ సమగ్ర శిక్ష జిల్లా టెక్నికల్ టీం సభ్యులు కార్తీక్ తోకలిసి సందర్శించారు. ఆ గ్రామీణ ప్రాంతం నుండి మహబూబ్నగర్ ప్రాథమిక పాఠశాలకు 11 మంది విద్యార్థులు విద్యను అభ్యసించడానికి వస్తున్నారు. ఆ విద్యార్థులను ప్రతిరోజు ఉదయం/ సాయంత్రం ఆ పాఠశాల ఉపాధ్యాయులు కృష్, బుచ్చయ్య వారి సొంత వాహనాలు మీద తీసుకు వస్తున్నారని తెలుసుకున్నారు. ఆ ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం ఆయన ఏజెన్సీ గ్రామస్తులతో మాట్లాడారు. బడి ఈడు పిల్లలను పాఠశాలకు పంపించాలని, చదువుకుంటేనే పిల్లలకు భవిష్యత్తు ఉంటుందని, పిల్లలు పాఠశాలకు వచ్చేందుకు విద్యాశాఖ అధికారులతో చర్చించి రవాణా సౌకర్యం ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# పేదవర్గాలకు ఎర్రజెండానే అండా



**నిబద్ధతతో పనిచేసేది కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలే**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**30 మంది సిపిఐలో చేరిక**

కొత్తగూడెంఅర్బన్, సూర్య (మేజర్‌న్యూస్)–పేదవర్గాలకు ఎర్ర జెండానే భరోసా అని, వారికి ఏ కష్టమొచ్చినా ఆదుకునేది సిపిఐనేనని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. కొత్తగూడెం పట్టణ పరిధిలోని గాజులరాజం బస్తి, లక్ష్మీదేవిపల్లికి చెందిన 30 మంది యువకులు బుధవారం సాబీర్ పాషా సమక్షంలో సిపిఐలో చేరారు. దీటి రాజా శ్రీనివాస్, మోడెం మోహన్ రావు, ఎండి అబ్దుల్ రహమాన్, హేమంత్ తదితరుల నాయకత్వంలో పార్టీలో చేరిన యువకులకు ఎర్ర కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ నిబద్ధతతో పనిచేసేది కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలేనన్నారు. ప్రజలకు అందిస్తున్న సేవల ఫలితంగానే కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐకి రోజురోజుకు జనాదరణ పెరుగుతోందన్నారు. స్థానిక ఎమ్మెల్యే కూనంనేని కృషితో నియోజకవర్గంలో అభివృద్ధి శరవేగంగా సాగుతోందని, ప్రజలకు కావాల్సిన మౌలిక అవసరాలను గుర్తించి పనులు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య, పట్టణ నాయకులు ఎండి యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, మాచర్ల శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, బత్తుల సురేష్, గడ్డం ప్రభాకర్, గడ్డం సతీష్ బాబు, పల్నాటి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్ మహమ్మద్ జాన్ బి మెమోరియల్ ట్రస్ట్ సేవలు స్ఫూర్తిదాయకం


### గ్రామీణ పేద ప్రజలకు సేవలు అందించడమే ట్రస్టు లక్ష్యం

### అధినేత పాషా జునైద్



**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) :** బుధరావుపేట బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ ఇంగ్లీష్ మీడియం డైరెక్టర్స్ సహకారంతో రాజ్ మహమ్మద్ జాన్ బి మెమోరియల్ ట్రస్ట్ రుద్రంపూర్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ఖమ్మం శరత్ మాక్స్ విజన్ కంటి హాస్పిటల్, యశోద హాస్పిటల్ హైదరాబాద్ వారు 18 మంది వైద్య బృందం సంయుక్తంగా నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరంలో కంటి పరీక్షతోపాటు ఈసీజీ, బొక్కల అరుగుదల సంబంధించిన పరీక్షలు జనరల్ పరీక్షలు చేయడం జరిగింది . ఈ మెడికల్ క్యాంపులో బుధరావుపేట గ్రామ ప్రజలు చుట్టుపక్కన గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఉచిత వైద్య శిబిరంలో భాగంగానే రాజ్ మహమ్మద్ జాన్ బి మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు వైద్య శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకున్న వారిలో ఏడుగురికి ఉచిత కంటి ఆపరేషన్ చేయించి గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకి మరింత సేవను అందించడం పట్ల గ్రామ ప్రజలు ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అని పెద్దలు ఎన్నడో చెప్పారన్నారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహించి ఆపరేషన్లు చేయించడం గర్వించదగ్గ విషయమని బుధరావుపేట గ్రామ ప్రజలు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడానికి సహకరించిన బ్రిలియంట్ గ్రామర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల యాజమాన్యానికి అలాగే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పేద ప్రజలకు సేవలు అందించిన రాజ్ మహమ్మద్ జాంబి మెమోరియల్ ట్రస్ట్ అధినేత పాషా జునైద్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## పిసా గ్రామసభలో మద్యం షాపు ఏర్పాటుకు ఆమోదం





**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-** గుండాల మండల కేంద్రంలో మద్యం షాపు ఏర్పాటుపై బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన పీసా గ్రామ సభలో మద్యం షాపు ఏర్పాటుకై ప్రజల నుండి ఆమోదం లభించింది. 254 మంది ప్రజలు హాజరైన ఈ పీసా గ్రామ సభలో 248 మంది ప్రజలు మద్యం షాపు ఏర్పాటుకై మద్దతు తెలుపుతూ చేతులు లేపారు. మద్యం షాపు ఏర్పాటు పట్ల విముఖత చూపుతూ ఆరుగురు చేతులెత్తారు. దీంతో మెజారిటీ ప్రజలు ఏర్పాటుపై ఆమోదం తెలిపినట్లు తీర్మానం చేశారు. ఈ సందర్భంగా వైన్ షాపులో అన్ని రకాల మద్యం బాటిల్లు అందుబాటులో ఉంచాలని, ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని, బెల్టు షాపులను ప్రోత్సహించవద్దని, వైన్ షాప్ నిర్వహణలో సమయపాలన పాటించాలని ప్రజల నుండి వచ్చిన సూచనల మేరకు తీర్మానం చేశారు. ఈ సమావేశంలో ఎంపీడీవో బాలరాజు, ఎంపీవో శ్యామసుందర్రెడ్డి, పీసా మండల కమిటీ సభ్యులు నర్సింహారావు, నాగరాజు, వివిధ పార్టీల నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందాం



### ప్రతి ఒక్కరూ సామాన్య బాధ్యతగా మొక్క నాటాలి

### హెచ్ఎం వీరన్న, మాజీ ఉపసర్పంచ్ రామారావు..



**చంద్రుగొండ, సూర్య(మేజర్ న్యూస్) -** పరిరక్షణకు ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా మొక్కలు నాటుదాం- పర్యావరణాన్ని కాపాడుకుదాం అని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇస్లావత్ ఈరన్న అన్నారు. బుధవారం తిప్పనపల్లి గ్రామంలో ఉన్న ఉన్నత పాఠశాలలో అయిన విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. స్వచ్ఛ మైన, ఆహ్లాదరకమైన వాతావరణం కోసం నాటిన ప్రతి మొక్కను కాపాడు కోవాల్సిన బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. భూమండలంపై కాలుష్యాన్ని తగ్గించేందుకు, ప్రాణవాయువు శాతాన్ని పెంచేందుకు, వర్షాలు పడేందుకు, విపత్తుల సమయంలో చెట్లు ఎంతగానో ఉపయోగపడ తాయన్నారు. ఈ కార్యక్రమంలో తిప్పనపల్లి మాజీ ఉపసర్పంచ్ దారావత్ రామారావు, అంగన్వాడి సూపర్వైజర్ సుజాత, స్కూల్ టీచర్ ధరావత్ నాను, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# అడవులను సంరక్షించడం అందరి బాధ్యత

### వేట పేరుతో అడవి జంతువులను వేటాడితే ప్రభుత్వ పథకాలు కట్

### శ్రీనివాసరావు స్మృతి వనాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

### సిసిఎఫ్ భీమా నాయక్





**చంద్రుగొండ సూర్య(మేజర్ న్యూస్) -** అడవులను సంరక్షించటం అందరి బాధ్యత అని చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సీసీఎఫ్ బీమా నాయక్ అన్నారు. బుధవారం చంద్రుగొండ ఫారెస్ట్ రేంజ్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం అన్నపురెడ్డిపల్లి మండలం బూరుగూడెం గ్రామ శివారులో ఉన్న అటవీ ప్లాంటేషన్ పనులను పరిశీలించారు. అక్కడే ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు అక్కడి నుంచి మంగళబోడు ప్రాంతంలో ఉన్న శ్రీనివాసరావు స్మృతి వనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అడవులు ప్రకృతి మనకు ఇచ్చిన గొప్ప సంపదన్నారు. అడువులు సంరక్షించడం ద్వారా కాలుష్యం నివారణతో పాటు వర్షాలు సమృద్ధిగా పడతాయన్నారు. అలాగే ఈ ప్రాంతంలో ఉన్న జీవరాశులన్నిటికీ ప్రాణవాయువునిస్తాయన్నారు. అలాంటి అడవులను పోడు పేరుతో నరకటం క్షమించరాని నేరమన్నారు. అలాగే అడవిలో నుంచి జీవరాసులు అడవులకు ఆనుకొని ఉన్న భూముల్లోకి వస్తుంటాయని అలాంటి జంతువులు వచ్చినప్పుడు వెంటనే ఫారెస్ట్ వారికి సమాచారం ఇవ్వాలన్నారు. అలాగే వచ్చిన జంతువులు అడవిలోకి వెళ్లే విధంగా రైతులు కృషి చేయాలన్నారు. త్వరలోనే మంగళబోడు ప్రాంతంలో ఉన్న శ్రీనివాసరావు స్మృతి వనాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. ముఖ్యంగా అటవీ జంతువులను వేట పేరుతో ఉచ్చులు బిగించడం, విద్యుత్ తీగలు అమర్చడం వంటివి చేస్తే అలాంటి వారిపై కఠిన చర్యలతో పాటు, వారికి వచ్చే ప్రభుత్వ పథకాలను రద్దు చేయడం జరుగుతుందన్నారు. కావున అడవులను, అడవి జంతువులను, రక్షించుకోవడం మన అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ కృష్ణ గౌడ్, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ కోటేశ్వరరావు, చంద్రుగొండ రేంజర్ సిహెచ్ ఎల్లయ్య, రేంజ్ సిబ్బంది, పాల్గొన్నారు.

## పీసా గ్రామసభ వాయిదా...

### కోరం లేక గ్రామ సభ వాయిదా



**చంద్రుగొండ, సూర్య(మేజర్ న్యూస్) -** వైన్ షాప్ల ఏర్పాటు కోసం ఏర్పాటు చేసిన పీసా గ్రామసభ నిరవధిక వాయిదా పడింది. బుధవారం చంద్రుగొండ గ్రామపంచాయతీ ఆవరణలో పీసా గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ పీసా గ్రామసభ ముఖ్య ఉద్దేశం చంద్రుగొండ మండల కేంద్రంలో రెండు వైన్ షాపుల ఏర్పాటు కోసం ఐటీడీఏ పిఓ రాహుల్ ఆదేశాల మేరకు పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో బయ్యారపు అశోక్ ప్రత్యేక పీసా గ్రామ సభను ఏర్పాటు చేశారు. కానీ గ్రామసభకు కావాల్సిన సభ్యులు లేకపోవడంతో గ్రామసభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. గ్రామపంచాయతీ ఉన్న సభ్యుల ఆధారంగా వన్ బై థర్డ్ కింద 300 మంది సభ్యులు గ్రామసభలో పాల్గొనాలి. అందులో 150 మంది ఎస్టీలు కాగా అందులో 75 మంది మహిళలు ఉండాలి కానీ 100 మందికి మించి సభ్యులు రాకపోవడంతో సభను వాయిదా వేసినట్లు తెలిపారు. అయితే సభ ప్రారంభమైనప్పుడు గ్రామంలో రెండు వైన్ షాపుల్లో ఒకటి అయ్యన్నపాలెం, రెండవది చంద్రుగొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసేలా తీర్మానం రాయాలని వచ్చిన సభ్యులు ప్రత్యేక అధికారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఖాన్, పంచాయతీ కార్యదర్శి జి రాజేందర్, మాజీ జెడ్పిటిసిలు కొనగండ్ల వెంకటరెడ్డి, అంకిరెడ్డి కృష్ణారెడ్డి, వివిధ పార్టీలకు చెందిన నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, తుమ్మలపల్లి సురేష్, దారా వెంకటేశ్వరరావు, సారెపల్లి శేఖర్, పెద్దిని వేణు, వారాది సత్యనారాయణ, బోగీ కృష్ణయ్య, సూర వెంకటేశ్వర్లు, ఇమ్రాన్, బుంగ శ్రీను, చిన్నంశెట్టి మహేష్, బడుగు శంకర్, పుల్లయ్య, చాపలమడుగు లక్ష్మణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి షాబీర్ పాషా

### సిపిఐ నాయకులు బూరుగడ్డ సాంబయ్య

**ఆళ్లపల్లి,సూర్య (మేజర్ న్యూస్) -** భారత కమ్యూనిస్టు పార్టీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,అశ్వరావుపేటలో ఈనెల 26, 27 తేదీల్లో జరిగిన 3వ మహాసభలో, మూడవ సారి జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన, ఆళ్లపల్లి మండల కేంద్రం ముద్దుబిడ్డ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అనే పదానికి నిలువెత్తు నిదర్శనం ఎస్ కే సాబీర్ పాషాని బూరుగడ్డ సాంబయ్య శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బూరుగ్గడ్డ సాంబయ్య గత పది సంవత్సరాలుగా సిపిఐ పాలలనో ఆళ్లపల్లి గ్రామపంచాయతీ సాధించిన అభివృద్ధిని వివరిస్తూ, జిల్లా కేంద్రంలో ఉంటూ ఆళ్లపల్లి మండల ప్రజలకు చేస్తున్న సేవలకు ఎస్ కె సాబీర్ పాషాకు మరొకసారి కృతజ్ఞతలు తెలియజేశారు.



# మౌలానా ఆజాద్ యూనివర్సిటీ లో సివిల్స్ కు ఉచిత శిక్షణ

**మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ,మహిళలకు అవకాశం**

**మైనార్టీ జిల్లా అధ్య క్షులు ఎండీ యాకూబ్ పాషా**



**కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్ న్యూస్)–** కేంద్ర ప్రభుత్వ పరిధిలోని గల మౌలానా ఆజాద్ యూనివర్సిటీ హైదరాబాద్ వారు అందిస్తున్న ఉచిత సివిల్ సర్వీస్ కోచింగ్ ను సద్వినియోగం చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. కార్పొరేట్ స్థాయికి ధీటుగా జాతీయ స్థాయిలో సివిల్స్ కు ఒక ఏడాది పాటు ఉచిత భోజనం వసతితో పాటు శిక్షణను యూనివర్సిటీ అందిస్తోందని అన్నారు. ఈ యొక్క శిక్షణ మైనార్టీలతో పాటు ఎస్సీ, ఎస్టీలతో పాటు మహిళలకు కూడా అందించడం జరుగుతుందని అన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు 10 వ తరగతి సర్టిఫికేట్, డిగ్రీ సర్టిఫికేట్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోతో ఆగస్టు 5వ తేదీ వరకు తమ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ ఉచిత శిక్షణ పొందేందుకు గాను విశ్వవిద్యాలయం వారు నిర్వహించే ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులు కావాల్సి ఉంటుందని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని మైనారిటీ, ఎస్సీ, ఎస్టీ మరియూ అన్ని వర్గాల మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇతర సమాచారం కొరకు 8520860785 నంబర్ కు సంప్రదించాలన్నారు.

# గ్రంథాలయంలో వైఫై సేవలు



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)** పట్టణపరిధిలోని నూతన గ్రంథాలయంలో వైఫై సేవలు అందుబాటులోకి వచ్చాయి. పోటీ పరీక్షలకు సిద్ధపడే వారు, పాఠకుల కోసం ఈ వైఫై సేవలను గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు బుధవారం సమకూర్చారు. వైఫై సదుపాయం లేక ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో విద్యార్థులు పాఠకులు చైర్మన్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఆయన గ్రంథాలయం పై ఆధారపడి చదువుకునే వారి కోసం అప్పటికప్పుడే వైఫై సేవలను అందుబాటులోకి తీసుకొచ్చారు. సమస్యను చెప్పగానే సహృదయంతో అర్థం చేసుకొని వైఫై సౌకర్యాన్ని కల్పించిన చైర్మన్ వీరబాబుకు గ్రంథ పాలకురాలు జి మణిమృదుల విద్యార్థినీ విద్యార్థులతో పాటు పాఠకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# బంజారాలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**ఎస్టీ జాబితా నుండి బంజారాలను తొలగించేందుకు కుట్ర**

**భద్రాచలం ఎమ్మెల్యేను పార్టీ నుండి సస్పెండ్ చేయాలి**

**బంజారాల ఎమ్మెల్యేలకు మంత్రి పదవి ఇవ్వలే...**

**రేవంత్ సర్కార్ కుట్ర చేస్తున్న కొందరు కాంగ్రెస్ లో బంజారాలు ఉండడం సిగ్గుచేటు**



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** బంజారాల సంక్షేమం కోసం పాటు పడాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని లక్ష్మీదేవిపల్లి బిజెపి మండల అధ్యక్షులు మాలోత్ గాంధీ నాయక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం జరిగిన బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో గాంధీ నాయక్ మాట్లాడుతూ ఎస్టీ జాబితాలో నుండి బంజారాలను తొలగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతుందని, దీనిని బంజారాలంతా ఐక్యమై తిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ కు ఓటేసిన బంజారాలపై భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కేసులు పెట్టించడం విచారకరమన్నారు. కాంగ్రెస్ గెలుపుకు కృషి చేసిన బంజారాలపై కేసులు పెట్టించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావును కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో బంజారాలను ఓటు వేయమని అడిగిన కాంగ్రెస్ అభ్యర్థులు అధికారంలోకి వచ్చిన తర్వాత బంజారాలను విస్మరించడం అత్యంత బాధాకరమన్నారు. లగచర్ల భూముల విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం బంజారాలపై ఉక్కు పాదం మోపి ప్రయత్నం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. బంజారాలపై కాంగ్రెస్ ఇన్ని కుట్ర చేస్తున్న కొందరు బంజారా కాంగ్రెస్ పెద్దలు, నాయకులు నోరు విప్పకుండా అదే పార్టీలో ఉండడం సిగ్గుచేటు అన్నారు. బంజారాలపై జరుగుతున్న కుట్రలను గమనించి కాంగ్రెసులో ఉన్నవారు. పార్టీని వీడి బయటకు రావాలని సూచించారు.

**బంజారాల ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇవ్వాలి**

కాంగ్రెస్ లో ఉన్న బంజారాల ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డికి మాలోత్ గాంధీ నాయక్ విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి బంజారా ఓట్లు ఎంతో కీలకంగా మారాయని ఈ విషయాన్ని గమనించి తమ కులస్తులైన ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు.

**లాక్కున్న భూములను వెంటనే ఇవ్వాలి..**

లగచర్లలో బంజారాల నుండి లాక్కున్న భూములను వెంటనే తిరిగి వారికి ఇచ్చే విధంగా రేవంత్ సర్కార్ ముందుకు రావాలని డిమాండ్ చేశారు. బంజారాల సంక్షేమం గురించి పాటుపడకుండా వారికి చెందిన భూములను లాక్కోవడం విచారకరమన్నారు. రేవంత్ సర్కార్ భూములను లాక్కోవడం వల్ల వారి జీవనాధారం కుంటు పడిందన్నారు. ఈ విషయాన్ని గమనించి కాంగ్రెస్ ప్రభుత్వం లాక్కున్న భూములను వెంటనే తిరిగి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

**ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి..**

కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని గాంధీ నాయక్ డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలలో ఒకటి రెండు తప్ప మిగతావి అమలు కావడం లేదని అన్నారు. తులం బంగారం, మహిళలకు ప్రతినెల ఇస్తానన్న రూ. 2500 వంటి హామీలు నేటికీ అమలు కావడంలేదని అన్నారు. ఈ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రూ. 2000ల నుంచి రూ. 4000లు పెంచుతామన్న పెన్షన్ కూడా ఇవ్వడం లేదని పెంచిన పెన్షన్ తక్షణమే అమలు చేయాలని కోరారు. నిరుద్యోగుల ఉపాధి కొరకు కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో గతంలో మూత పడ్డ పరిశ్రమలను వెంటనే తెరిపించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రేగళ్ల ఏజెన్సీ ప్రాంతంలో మూత పడ్డ రాగి గనుల పరిశ్రమను వెంటనే తెరిపించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని, లేనిపక్షంలో దశలవారి పోరాటాలు నిర్వహిస్తామని బిజెపి మండలాధ్యక్షులు మాలోత్ గాంధీ నాయక్ హెచ్చరించారు.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ బీసీ సెల్ నాయకులు సత్యారాజ్ మృతి

**తీవ్ర విచారం వ్యక్తం చేసిన కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్**



**కొత్తగూడెంన సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం ఏరియాలోని రామవరం కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నాయకులు సత్యరాజ్ మృతి చెందడం చాలా బాధాకరమని ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ తెలియజేసారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ లో నీతి నిజాయితీ క్రమశిక్షణ కలిగిన నాయకుడు అని ఒక సామాన్య కార్యకర్త నుంచి బీసీ సెల్ జిల్లా నాయకుడిగా ఎదిగిన సత్యరాజ్ అనారోగ్య సమస్యలు ఉన్నప్పటికీ పార్టీ కార్యక్రమాల లో పాల్గొనేవారనివారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని కోరుతూ ఘన నివాళులు అర్పిస్తు,వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమం లో మల్లారపు కొమరయ్య,గుడివాడ రాము జెట్టి మోహన్ ,అచ్చ నాగరాజు , జానీ పాషా, పవన్, నజీర్, వనం దాస్ గడ్డ మోహన్, నాగరాజు, బోధన్ కనకరాజు, చారి, భాను కమల్, నాగేశ్వరరావు, పాషా, రమేష్, శ్రీనివాస్ తదితర రామవరం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# విష జ్వరాలు ప్రబలకుండా హెల్త్ క్యాంపులను సంక్షేమ హాస్టల్లో ఏర్పాటు చేయాలి

**సంక్షేమ హాస్టల్లో శాశ్వత ఏఎన్ఎంలను తక్షణమే నియమించాలి**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్**



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** వర్షాకాలం ప్రారంభమైనందున జిల్లావ్యాప్తంగా సంక్షేమ వసతి గృహాలలో విష జ్వరాలు అంటువ్యాధులు ప్రబలకుండా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక చంద్ర రాజేశ్వరావు భవన్ లో ఏఐఎస్ఎఫ్ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అజిత్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలు వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సంక్షేమ హాస్టల్లో తక్షణమే అత్యవసర పారిశుద్ధ్య పనులు చేపట్టి విద్యార్థులకు విష జ్వరాలు అంటువ్యాధులు ప్రబలకుండా సంక్షేమ శాఖ అధికారులు హెల్త్ క్యాంపులు నిర్వహించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కోరారు. జిల్లావ్యాప్తంగా ఎస్టి సంక్షేమ వసతి గృహాల్లో మాత్రమే ఏఎన్ఎంలు ఉన్నారని, ఎస్సీ బీసీ ఆశ్రమ గురుకుల వసతి గృహాల్లో ఖాళీగా ఉన్న ఏఎన్ఎం నియమించాలని డిమాండ్ చేశారు. డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ లాంటి జ్వరాల బారిన పడకుండా విద్యార్థులకు రక్షణగా దోమతెరలు అందించాలని సంక్షేమ శాఖ ఉన్నత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుండాల సుజన్, జిల్లా సమితి సభ్యులు రాజకమల్, లాల్ పాషా, రామకృష్ణ, శ్రీకాంత్, అభిలాష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# మీనాక్షి నటరాజన్ పర్యటన శుభపరిణామం

**ఏఐసీసీ నేషనల్ కోఆర్డినేటర్ ఖాజా గౌస్ మొయినుద్దీన్**



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ఈనెల 31నుండి ఆగస్టు 6వరకు తొలివిడత పాదయాత్ర చేయనున్నారని ఇది నిజంగా శుభపరిణామమని ఏఐసీసీ జాతీయ కోఆర్డినేటర్ ఖాజా గౌస్ మొయినుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కొరకు ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలను నెలకొల్పడానికి మీనాక్షి నటరాజన్ ఈ పాదయాత్ర చేయనున్నారని జై భీం, జై బాపు, జై సంవిధాన్ అనే విధానాలతో ఈ యాత్ర సాగనుందని తెలియజేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రజలు, నాయకులు, కార్యకర్తల సమస్యలు తెలుసుకునేందుకు యాత్ర చేస్తున్నారని గతంలో ఎన్నడూ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి ఈవిధంగా చేయలేదని ఈ పాదయాత్రలో మీనాక్షితో పాటు టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కూడా పాల్గొంటారని ఈ యాత్రలను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని ఖాజా గౌస్ మొయినుద్దీన్ పేర్కొన్నారు.

# మెదరమెట్ల వెంకటేశ్వరరావు మృతి



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)-** టిజి జెన్‌కో పవర్ డిప్లమా అసోసియేషన్ ప్రెసిడెంట్ మెదరమెట్ల వెంకటేశ్వరరావు బుధవారం మృతి చెందారు.అయన మృతిపట్ల తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ ఆర్.జి .నం .జి 445 తరపున (భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధం) వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.

# పోలీస్ శాఖ ఎప్పటికీ ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలి

### టేకులపల్లి సిఐ సత్యనారాయణ




**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** ఆళ్లపల్లి మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన టేకులపల్లి సిఐ సత్యనారాయణ ఠాణను బుధవారం సందర్శించారు. తదనంతరం స్టేషన్ రికార్డ్స్ పరిశీలన చేశారు. ఎస్సై సోమేశ్వర్, పోలీస్ సిబ్బంది ప్రజలతో మమేకమై సత్సంబంధాలు కలిగి ఉండాలని పలు విషయాలపై అవగాహన కల్పించారు.

# పేకాట రాయుళ్ల అరెస్ట్

**చంద్రుగొండ,సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని బెండలపాడు గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారాన్ని ఆధారంగా చేసుకుని చంద్రుగొండ ఎస్ఐ శివరామకృష్ణ తన సిబ్బందితో కలిసి బుధవారం ఆకస్మిక దాడి నిర్వహించారు.ఈ దాడిలో ఏడుగురు వ్యక్తులు పట్టుబడగా, వారి వద్ద నుండి ఆరు సెల్‌ఫోన్లు, నాలుగు ద్విచక్ర వాహనాలు, రూ.14,800/- నగదు స్వాధీనం చేసుకున్నారు.అనంతరం ఎస్ ఐ మాట్లాడుతూ చంద్రుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలను అరికట్టే లక్ష్యంతో కొత్తగూడెం డీఎస్పీ పర్యవేక్షణలో, జూలూరుపాడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మార్గదర్శకత్వంలో పటిష్ఠమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు.చట్ట విరుద్ధమైన క్రియాకలాపాలలో పాల్గొనడం నేరమే కాకుండా వ్యక్తిగత,కుటుంబ జీవితానికి కూడా హానికరమన్నారు. ప్రజలు ఇటువంటి వ్యసనాలకు దూరంగా ఉండి సమాజంలో శాంతి భద్రతలను కాపాడాలని కోరారు.ఎవరైనా ఇటువంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలలో పాల్గొంటే, వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఏదైనా నేర సమాచారముంటే 100 నంబర్‌కు కాల్ చేయండి లేదా చంద్రుగొండ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని, మీ సమాచారం పూర్తి గోప్యంగా ఉంచబడుతుందని తెలిపారు.



# విద్యుత్ ఘాతానికి 5 పాడి గేదెలు మృతి..

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని మందలపల్లి గ్రామంలో విద్యుత్ ఘాతానికి ఐదు పాడి గేదలు మృతి చెందిన సంఘటన బుధవారం జరిగింది. మందలపల్లి గ్రామానికి చెందిన ఉమ్మడి ఏసు, జుంజులూరి వెంకన్న కు చెందిన ఐదు పాడి గేదెలు మందలపల్లి గ్రామ శివారులోని ఒక తోటలో మేతమేస్తుండగా పైన ఉన్న విద్యుత్ లైన్ నుండి వైరు తెగి గేదెలపై పడటంతో ఐదు పాడి గేదలు అక్కడకక్కడే మృతి చెందినట్లు గేదెల యజమానులు తెలిపారు. సుమారు రూ 2లక్షల విలువ చేసే గేదెలు విద్యుత్ ఘాతానికి మృతి చెందడంతో రైతులు జీవనాధాన్ని కోల్పోయారని రోధిస్తూ తెలిపారు.



# ట్రాన్స్కో, జెన్కో లకు సంబంధించిన బకాయిలను సింగరేణికి వెంటనే చెల్లించాలి






### సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ డిమాండ్

**కొత్తగూడెంన సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్) –** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు అయిన ట్రాన్స్కో, జెన్కో లకు సంబంధించిన రూ. 39,661.57 కోట్లు సింగరేణికి తక్షణమే చెల్లించాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ డిమాండ్ చేసింది. బుధవారం కొత్తగూడెం ఏరియాలోని పివికే-5 లో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో పిట్ సెక్రటరీ ధరావత్ నాగేశ్వరరావు అధ్యక్షతన గేట్ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా గోపి కృష్ణ (ఓవర్‌మన్), ఆత్రేయ (జనరల్ అసిస్టెంట్)లు యూనియన్‌లో నూతనంగా చేరారు. వారికి ఘనంగా కండువా కప్పి స్వాగతం పలికారు.ఈ సమావేశంలో ఏబీకేఎంఎస్ కార్యదర్శి వేజ్ బోర్డు సభ్యులు పి. మాధవ నాయక్ , స్టాండర్డైజేషన్ కమిటీ సభ్యులు, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ టి.ఎస్. పవన్ కుమార్ పాల్గొని ప్రసంగించారు.ముందుగా యూనియన్ లో నూతనంగా చేరిన ఓవర్మెన్ గోపికృష్ణ, జనరల్ అసిస్టెంట్ ఆత్రేయ లకు ఘనంగా స్వాగతం పలికారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంస్థల నుండి రూ 39661.57 కోట్ల తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ట్రాన్స్కో నుండి విద్యుత్ బకాయిలు రూ. 24918.32 కోట్లు, జెన్కో నుండి బొగ్గు బకాయిలు రూ. 15120.80 కోట్ల బకాయిలు మొత్తం:లిరూ 39661.57 కోట్ల సింగరేణికి రావలసి ఉందన్నారు.. గత ప్రభుత్వ హయాంలో రూ. 26,వేల కోట్ల బకాయిలు పెండింగ్‌గా ఉన్నా, ప్రస్తుత ప్రభుత్వం ఆ మొత్తాన్ని మరింత పెంచి రూ. 39,661.57 కోట్లకు చేర్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ మొత్తాలను సకాలంలో చెల్లిస్తే, సంస్థ కొత్త ప్రాజెక్టులను ప్రారంభించేందుకు మార్గం సుగమమవుతుందని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం బొగ్గు సరఫరా బిల్లులను కూడా చెల్లించకపోవడం వల్ల సంస్థ ఆర్థికంగా నష్టపోతోందని, దీని ప్రభావం భవిష్యత్తులో తీవ్రంగా పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఇలాగే కొనసాగితే సింగరేణి సంస్థ కూడా ఆర్ టిసి లాంటి పరిస్థితుల్లోకి జారిపోతుందన్న అంచనాలు వెలువడుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై బకాయిలు వసూలు చేయడానికి గుర్తింపు సంఘమైన ఏఐటీయూసీ , ప్రాతినిధ్య సంఘమైన ఐఎన్ టియూసి తమ బాధ్యతను విస్మరించడం గమనార్హం. బకాయిలు చెల్లింపునకు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే కార్యక్రమాల్లో బిఎంఎస్ సంపూర్ణ మద్దతు అందించేందుకు సిద్ధంగా ఉంది అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంఘచాలక్ జి. వెంకట్ రెడ్డి, కార్పొరేట్ ఉపాధ్యక్షులు జీవీ కృష్ణారెడ్డి, కార్పొరేట్ సెక్రటరీ గణేష్, ఏరియా జాయింట్ సెక్రటరీ గంధం సతీష్, పెన్షన్ అసోసియేషన్ అధ్యక్షుడు సంగం చందర్, ఉపాధ్యక్షుడు రాజమౌళి, పిట్ కమిటీ సభ్యులు మాలోత్ సుధాకర్, ఏ. మోహన్, రంజిత్, గోపి కృష్ణ, ఆత్రేయ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భవనాలు, భూములకు రక్షణ కోసం చర్యలు చేపట్టాలి





### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్

### కమ్యూనిటీ హాల్ చుట్టూ శ్రమదానం చేసిన సిపిఎం కార్యకర్తలు, స్థానిక ప్రజలు

**కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్ న్యూస్) –** పట్టణ పరిధిలో ఉన్నటువంటి బస్తీలలో సిపిఎం పార్టీ ప్రతినిధి బృందం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ బస్తి లో ఇందిరమ్మ కమ్యూనిటి హాల్ చుట్టూ ఉన్న చెత్తా, చెదారాన్ని సిపిఎం పార్టీ కార్యకర్తలు నాయకులు స్థానిక ప్రజలు శ్రమదానం చేసి శుభ్రం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం తరపున ప్రజలకోసం భవనాలు నిర్మించి, గాలికి వదిలేసినట్లు గా ఉన్నారని విమర్శించారు. భవనాలు అన్ని నాసిరకంగా ఉన్నాయని, ప్రజలకు ఉపయోగం లేని విధంగా భవనాలు నిరుపయోగంగా ఉన్నాయని , వాటిని శు భ్రం చేసి, మౌలిక వసతులు కల్పించాలని ప్రజలకు ఉపయోగపడే విధంగా చేయాలని అధికారులని , ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజానీకం నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలనీ డిమాండ్ చేశారు. ప్రధానంగా బస్తీలో ఉన్న డ్రైనేజీలు నెలల తరబడి శుభ్రం చేయట్లేరని ,చెట్లు, చెత్తాచెదారంతో ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని, బస్తీలలోకి చెత్త ఎత్తే బండ్లు కూడా సమయానికి రావడం లేదని, కిన్నెరసానీ మంచినీరు పైపులు పగిలిపోయాయని వాటిని మరమ్మత్తులు చేసే వారు రావడంలేదని, తదిత తదితర సమస్యలను సిపిఎం నాయకత్వానికి వివరించడం జరిగింది. కొత్తగూడెం పట్టణంలో మున్సిపాలిటి గా మొనటి వరకు ఉందని , ఇప్పుడు కార్పొరేషన్ ఏర్పాటు అయిందని,అభివృద్ధి కోసమే కృషి చేస్తున్నామని ప్రగల్భాలు పలికిన ప్రభుత్వం ,ప్రజా ప్రతినిధులు వారి మాటలన్నీ నీటి మూటలుగా ఉన్నాయని విమర్శించారు నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని అధికారులు, సంబంధిత సిబ్బంది పరిష్కరించడం లేదని ఆయన విమర్శించారు. వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని డ్రైనేజీ చెట్లు శుభ్రం చేసి , రోజువారి పేరుకుపోతున్న చెత్తను ఏరోజుకారోజు తీసివేసే ప్రణాళిక బద్ధమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులని డిమాండ్ చేశారు. వర్షకాలంలో ప్రజలకు ఆరోగ్య సమస్యలు తీవ్రతరం అవుతాయని అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు సైతం ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని అధికారం ఉంటేనే ప్రజల వద్దకు వెళ్తున్నారనీ, అధికారం లేకుంటే ప్రజలను విస్మరించి వారి ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారన్నారు. పార్టీ ల పేరు చెప్పుకుని నాయకులను ప్రజలు గమనిస్తూనే ఉండాలని ఆయన అన్నారు . ఎన్నికలప్పుడే వచ్చి వాగ్దానాలు చేసి ఓట్లు వేయించుకొని ,గెలిచినాక ప్రజలకు ముందు వచ్చే పార్టీలను ,ప్రజాప్రతినిధులను బుద్ధి చెప్పాలని ప్రజలకు హిత బోధన చేసారు. బస్తిలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని వారు డిమాండ్ చేశారు . స్థానిక మున్సిపల్ పరిధిలో ఉన్న సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఆందోళన ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ పర్యటనలో సిపిఎం సీనియర్ నాయకులు ఎన్ఎస్ రాజు ,సిపిఎం శాఖ కార్యదర్శి గూగులోత్ సక్రాం, గిరి, విజయమోహన్ ,అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్స్ ను సద్వినియోగం చేసుకోవాలి

## -జిల్లా కో-ఆర్డినేటర్ యం.పాపారావు

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



మధ్యలో చదువు మానేసిన వారికి ఓపెన్ స్కూల్స్ ఎంతో ఉపయోగపడుతుందని ఓపెన్ స్కూల్స్ జిల్లా కో-ఆర్డినేటర్ యం.పాపారావు సూచించారు.మండల కేంద్రం లోని ఐకేపీ కార్యాలయం వద్ద బుధవారం పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఓపెన్ స్కూల్స్ లో చేరిన వారు..వారి ఉపాధి మార్గాలను వదులుకోకుండా తీరిక వేళలలో చదువుకుంటూ...విద్యార్హత ను పొందవచ్చునని అన్నారు.ఐదు సబ్జెక్టులతో పదో తరగతి లేదా ఇంటర్ ఉత్తీర్ణత పొందవచ్చునని అన్నారు.14 ఏళ్లు నిండిన వారు అర్హులని పేర్కొన్నారు.పుస్తకాలను కేంద్రం లో ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. ఈనెల 31 వరకు అపరా ధం లేకుండా అడ్మిషన్స్ పొందవచ్చునని అన్నారు. 10వ తరగతికి 100, ఇంటర్ కు 200 అపరాధవ్ తో ఆగస్టు ఒకటి నుంచి 28 వరకు అడ్మిషన్స్ పొందవచ్చునని అన్నారు. ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బి చలపతిరావు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు రమేష్, ఐకెపి,ఏపీఎం.ఆర్.శ్రీనివాసరావు,సీసీలు పెద్దపాక వెంకటేశ్వర్లరావు, సురేఖ,వరలక్ష్మి,నాగమణి పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన రవికుమార్, ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పలువురి ప్రశంసలు

కామేపల్లిసూర్య మేజర్ న్యూస్



కామేపల్లి మండలం గోవింద్రాల పంచాయతీ పరిధిలోని మంగలి తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురిమెళ్ళ రవికుమార్ బాధ్యతాయుతంగా సమర్ధవంతంగా విధులు నిర్వహించి ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చి అందరికీ ఆదర్శంగా నిలిచారని గోవింద్రాల కాంప్లెక్స్ హెచ్ఎం బుగ్గినేని నాగేశ్వరరావు, మాజీ కాంప్లెక్స్ హెచ్ఎం జెట్టి రాంబాబు అన్నారు.పురిమెళ్ళ రవికుమార్ ఉద్యోగ విరమణను పురస్కరించుకొని బుధవారం గోవింద్రాల ప్రభు త్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిం చిన సన్మాన మహోత్సవ కార్యక్రమంలో వారు రవికుమార్ -పద్మ దంపతులను ఘనంగా హెచ్ ఎంలు,ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నేతలు శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించి వారి సేవలను ప్రశంసించారు.

రవికు మార్ సమగ్ర విద్యాభివృద్ధికి,విద్యార్థులకు నా ణ్యమైన బోధన,పాఠశాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనలో విశేష కృషి చేశారని పేర్కొన్నారు.అన్ని వృత్తుల కన్నా ఉపాధ్యాయ వృత్తి సమాజంలో గౌరవప్రద మైనద న్నారు.చేసే పనిని బట్టే సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుం దన్నారు.రవికుమార్ 27 సంవత్సరాల సర్వీస్ కాలంలో ఎంతోమంది విద్యార్థిని,విద్యార్థులను ఉత్తమ పౌరులు తీర్చిదిద్దారని,వారు ఉద్యోగ పదవీ విరమణ పొందడం విద్యాశాఖకు ఒక తీరని లోటని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయ సంఘాల నాయకులు మందా రాములు, రంగారావు,ఎం. నరసింహారావు ,దేవాసింగ్,ఎం.హరీష్,ఎం.నారాయణ,కే.కుమారస్వామి-కృష్ణ వేణి, ఎం.ఆంథోని,గుమ్మడి సమ్మయ్య,గోవింద్రా ల కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరీ జి.లింగనాయక్ కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు నాగేశ్వర రావు,తోటమళ్ళ పవన్,సీతారాం,టి.వెంకన్న, సీతారామారావు, సత్యం,నాగయ్య,మాలిక తదితరులు పాల్గొని రవికుమార్ ను ఘనంగా సన్మానించి వారి సేవలను ప్రశంసించడం జరి గింది.

## జిల్లా కలెక్టర్ అనుదీపు దురిశెట్టిని కలిసిన టీఎస్ జెఏ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొమ్ము ప్రసాద్....

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ ....



ఖమ్మం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ను టీఎస్ జేఏ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొమ్ము ప్రసాద్ ఉపాధ్యక్షులు ఉదయగిరి రవి జిల్లా సెక్రటరీ మేడి యాకోబు కార్యవర్గ సభ్యులు భానోత్ మోహన్ నాయక్ బుధవారం ఆయనను వారు మర్యాద పూర్వకంగా కలిసి బొకేను అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహాలయ పక్ష ప్రత్యేక సప్త మోక్ష క్షేత్ర యాత్ర రైలు సెప్టెంబర్ 9వ తేదీ నుండి ప్రారంభం




ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

గుర్తింపుపొందిన ఇండియన్ రైల్వేస్ , భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు , సౌత్ స్టార్ రైల్ ఈ యాత్ర సెప్టెంబర్ 9వ తేదీ నుండి ప్రారంభమవుతుందని , పవిత్ర క్షేత్ర దర్శనాలే లక్ష్యంగా ఆధ్యాత్మిక యాత్రకు శ్రీకారం చుట్టామని స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇండియన్ రైల్వేస్ సౌత్ స్టార్ రైల్ %ద% టూర్ టైమ్స్ డైరెక్టర్ జీ.విఘ్నేష్ తెలిపారు . గూడూరు , నెల్లూరు , ఒంగోలు , చీరాల , గుంటూరు , మిర్యాలగూడ , నల్గొండ , హైదరాబాద్ , కాజీపేట స్టేషన్లలో యాత్రికులు రైలు ఎక్కే వీలుందన్నారు . ఈ యాత్ర పదిహేను రోజులు జరగనుందన్నారు . ఇండియన్ రైల్వేస్ , భారత గౌరవ్ టూరిస్ట్ రైలు , సౌత్ స్టార్ రైలు , భారత ప్రభుత్వ పర్యాటక మంత్రిత్వ శాఖ గుర్తింపు పొందిన అగ్రశ్రేణి టూరిస్ట్ రైలు ఆపరేటర్ 'టూర్ టైమ్స్' ఈ యాత్రకు నడుం బిగించిందన్నారు . ఈ యాత్రలో ఉజ్జయిని , ఓంకారేశ్వర్ , ద్వారకా , సిద్ధ పూర్ , మధుర , అయోధ్య , ప్రయాగ్ రాజ్ , వారణాసి , గయ వంటి పవిత్ర పుణ్యక్షేత్రాలను కవర్ చేయనున్నామని చెప్పారు . గతంలో ఇండియన్ రైల్వేస్ టూర్ టైమ్స్ ప్యాకేజీకు విశేష స్పందన లభించిందన్నారు . ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ , తమిళనాడు రాష్ట్రాల నుంచి 650 మంది యాత్రికులతో విజయవంతంగా నిర్వహించామని తెలిపారు . ఈ సందర్భంగా టూర్ టైమ్స్ జనరల్ మేనేజర్ సంతోష్ మాట్లాడుతూ ప్రాచీన గ్రంథాలు , పురాణాల ప్రకారం ఈ యాత్రలో ఉన్న క్షేత్రాలు ఎంతో పేరుగాంచాయన్నారు . ఇవి మానవ శరీరంలోని వివిధ శక్తి కేంద్రాలను సూచిస్తాయని చెప్పారు . అవి.. అయోధ్య (మనస్సు), మధుర (హృదయం), కాశీ (సహస్రార చక్రం), ఉజ్జయిని (నాభి), ద్వారకా (పాదాలు), గయ (పితృ మోక్ష స్థలం), మాతృ గయ (మాతృ మోక్ష స్థలం) అన్నారు . ఈ ప్రత్యేక టూరిస్ట్ రైలు యాత్రికులకు పలు అనుభవాలు అందించడానికి సిద్ధంగా ఉందన్నారు . ఈ రైలులో లోపల , బయట దక్షిణ భారత భోజనం అందుబాటులో ఉంటుందన్నారు . లగేజ్ భారం ఉండదన్నారు . దర్శనానికి అవసరమైన బ్యాగ్ మాత్రమే మోయాల్సి ఉంటుందని చెప్పారు . ఈ ప్యాకేజీపై ఇండియన్ రైల్వే 33 శాతం సబ్సిడీ ఇస్తుందన్నారు . థర్డ్ ఏసీ (కంఫర్ట్) రూ.45,750, సెకండ్ ఏసీ (డీలక్స్) రూ.54,100, ఫస్ట్ ఏసీ (లగ్జరీ) రూ.69,500 అన్నారు . ఈ యాత్ర టికెట్లను ఫోన్ 93550 21516 కాల్ చేసి బుక్ చేసుకోవచ్చన్నారు . ఆన్లైన్ బుకింగ్ కోసం %ష్ఒష్.శీబతీఅఎవం.ఱఅ% సందర్శించవచ్చన్నారు . ఈ సమావేశంలో టూర్ టైమ్స్ మేనేజర్ యాకేశ్ పాల్గొన్నారు . ఆసక్తి గల వారు టికెట్స్ బుక్ చేసుకోండి మరింత సమాచారం కోసం ఈ క్రింది నెంబర్లు సంప్రదించవలసిందిగా 9848343882 , 6303093338 కోరారు .

## ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు సతీష్ హెచ్చరించారు. మండలం లోని వివిధ గ్రామాలలో ఎరువుల దుకాణాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు.రికార్డుల ప్రకారం స్టాక్ ఉందా లేదా అని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.డీలర్ల కు పలు సూచనలు,సలహాలు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...డీలర్లు కృత్రిమ కొరత సృష్టిస్తే సహించేది లేదని హెచ్చరించారు.డీలర్లతో పాటు సొసైటీ అధికారులు రికార్డుల నిర్వహణ ఖచ్చితంగా ఉండాలని సూచించారు.అనంతరం పైనంపల్లి లో ఆయిల్పామ్, వివిధ పంట క్షేత్రాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడారు...సాగు వివరాలు అడిగి -తెలుసుకున్నారు.వారికి తగిన సలహాలు అందించారు.సాగులో మెళుకువలను వివరించారు. నేలకొండపలి మండల వ్యవసాయాధికారి.ఎం. రాధా, ఏఈఓ దుర్గ భవాని, సొసైటీ సీఈఓ జగదీష్, రైతులు మారగాని పద్మారావు, వెంకటేశ్వర్లు, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### -పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):



కే.జీ.బీ.వి.ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలంటూ గత డిసెంబర్ నెలలో చేసిన 29 రోజుల సమ్మె కాలానికి ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా వెంటనే జీతాలు చెల్లించాలని పిఆర్ టి యు ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కట్టా శేఖర్, ఖమ్మం అర్బన్ మండల అధ్యక్షుడు గుడి పూడి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమ్మె చేసి ఆరు నెలలు గడుస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని పేర్కొన్నారు . అదేవిధంగా సమగ్ర కుటుంబ సర్వే చేసిన ఉద్యోగులకు గౌరవవేతనం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పీఆర్టీయూ సభ్యత్వం జనరల్ ఫండ్ క్యాంపెనింగ్ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం అర్బన్ మండల కే జి బి వి పాఠశాల యు ఆర్ ఎస్ పాఠశాల లను సందర్శించి వారి సమస్యలను తెలుసుకుని వారికి అవగాహన కల్పించారు. పి ఆర్ టి యు ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు లింగం సతీష్ ,అజ్మీరా సోమ్లానాయక్ ,ప్రధాన కార్యదర్శి బి రవికిరణ్ ,జ్యోతి ,మాధవి ,వెంకట లక్ష్మి పాల్గొన్నారు

## ఇంటి పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం వహించవద్దు

### - జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత

బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):




ఇంటి పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం వహించవద్దని జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం బోనకల్, చింతకాని మండలాల పంచాయతీ కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడంలో అలసత్వం వహిస్తే ఎలా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు వందశాతం ఇంటి పన్నులను వసూలు చేయాలని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను సాధ్యమైనంత తొందరగా పూర్తయ్యేలా చూడాలని కోరారు ఎప్పటికప్పుడు ఫోటోలను అప్లోడ్ చేయాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య లోపం తలెత్తకుండా చూడాలని కోరారు. వైద్య సిబ్బందితో సమన్వయం చేసుకొని పారిశుద్ధ్య మెరుగుదలకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్. రమాదేవి, ఎంపీవో శాస్త్రీ, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వాదాలు.. పరామర్శలు

## -ఖమ్మం నగరంలో మాజీ ఎంపీ నామ విస్తృత పర్యటన





ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు బుధవారం ఖమ్మం నగరంలో విస్తృతంగా పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా విడివోస్ కాలనీ వాస్తవ్యులు తెలంగాణ ఉద్యమకారులు దోకుపర్తి సుబ్బారావు కుమార్తె వివాహం ఇటీవల జరుగగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తెలంగాణ ఉద్యమకారులు నెల్లూరి అచ్యుతరావు, పగడాల నరేందర్, జడల వెంకటేశ్వర్లు, మరికంటి రేణుబాబు, మందడపు శంకరరావు, ఆసిఫ్ అహ్మద్, బురాన్, లింగన్న బోయిన సతీష్ తదితరులు హాజరైనారు. అక్కడ నుండి ఖమ్మం పట్టణ బిఆర్ఎస్ నాయకులు గొడ్డేటి మాధవరావు మనవడు బారసాల, నామకరణ వేడుక ఇటీవల జరిగిన సందర్భంగా వారి కుమార్తె సాయిసుధ-వెంకటేష్ దంపతుల కుమారుడు చిరంజీవి తన్విక్ ఆర్యన్ ఆశీర్వాదించారు అనంతరం ఖమ్మం పట్టణంలో ఇందిరానగర్ లో నివాసం ఉంటున్న ఖమ్మం రూరల్ మండలం కామంచికల్ వాస్తవ్యులు ప్రతాపనేని సుధాకర్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కామంచికల్ గ్రామ మాజీ సర్పంచ్ మేదరమెట్ల వెంకటరమణ తో పాటు మధుసూదన్ రావు, శ్రీను నామ మిత్రులు డీజే నెహ్రూ, సీతాపతి, బొల్లెపల్లి కోటేశ్వరరావు కూడా ఉన్నారు. అనంతరం శ్రీనివాస్ నగర్ వాస్తవ్యులు గుడిపూడి సుధాకర్ మాతృమూర్తి పద్మావతి మృతి చెందగా వారి స్వగృహానికి వెళ్లి వారి మాతృమూర్తి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించినారు అలానే అదే కాలనీలో వడ్డే లెనిన్ చౌదరికు ఇటీవల గుండె సంబంధిత శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసి వారి స్వగృహానికి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని నామ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో కనకమేడల సత్యనారాయణ, బిఆర్ఎస్ వైరా రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ దండా జ్యోతిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మోతారపు సుధాకర్, మోరంపూడి ప్రసాద్ రావు, ధనాల శ్రీకాంత్, పాలడుగు పాపారావు, కొప్పెర నరసింహారావు, బత్తుల శ్రీనివాసరావు, వాకదాని కోటేశ్వరరావు, మస్తాన్, రఘు, దేశబోయిన మంగారావు, నారుమళ్ల వెంకన్న, ఎదునూరి శ్రీను, వాసిరెడ్డి సుబ్బారావు, రామ సీత, కోటేశ్వరరావు, ప్రసాద్, వెంకటరమణ, నాగేశ్వరరావు, షారుక్ లతో పాటు తెలుగుదేశం నాయకులు నరేష్, భూపతి, అంజి, నాగేశ్వరరావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆదరణ



ఖమ్మం (సూర్య బ్యూరో):

ఏదులాపురం మున్సిపాలిటీ :ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలవడం ఒక నిజమైన ప్రజానాయకుడి లక్షణమని మరోసారి చాటారు తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి. ఆయన సూచనల మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.ఇటీవల పలు కారణాలతో మృతిచెందిన కుటుంబాలకు తోడుగా నిలుస్తూ బుధవారం జరిగిన కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలోని టెంపుల్ సిటీ, వరంగల్ క్రాస్ రోడ్డు, వెంకటగిరి, గుదిమళ్ళ, తెల్దారుపల్లి, మద్దులపల్లి, ఏదులాపురం, ముత్తగూడెం, నాయుడుపేట ప్రాంతాల నుంచి బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున అందించారు.ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ… "ప్రజా సమస్యలతో పాటు వారి వ్యక్తిగత దుఃఖసమయంలోనూ ప్రజలతో నిలబడటం పొంగులేటి ప్రత్యేకత అని, ఆయన ప్రేరణతో పీఎస్ఆర్ ట్రస్ట్ ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాల్లో ముందుంటుందని పేర్కొన్నారు.మృతుల కుటుంబ సభ్యులు ఈ సాయం తమకు తాత్కాలికంగా ఓదార్పునిచ్చిందని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన నామ, తాతా మధు, సండ్ర

తిరుమలాయపాలెం- సూర్య మేజర్ న్యూస్ :



తిరుమలాయపాలెం మండలం పాతర్లపాడు గ్రామ వాస్తవ్యులు తమిర వెంకటరెడ్డి, అనితల కుమార్తె వివాహం ఖమ్మం బైపాస్ రోడ్డు లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో బుధవారం ఉదయం ఘనంగా జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. నామ వెంట బిఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ, బిఆర్ఎస్ వైరా రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మోరంపూడి ప్రసాద్ రావు, బత్తుల శ్రీనివాసరావు, గొడ్డేటి మాధవరావు, మరికంటి రేణుబాబు, వాకదాని కోటేశ్వరరావు, ఎదునూరి శ్రీను, బిఆర్ఎస్ యువత భాస్కర్, నాగేశ్వరరావు, షారుక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బిసి బాలురు వసతి గృహాన్ని తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్ ఏ.శ్రీనివాస రెడ్డి

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)



ఖమ్మం నగరంలోని నయాబజార్ కాలేజీ ప్రాంగణంలో గల ప్రభుత్వ బాలుర బి.సి.వసతి గృహాన్ని స్పెషల్ ఆఫీసర్ ఏ శ్రీనివాస రెడ్డి మున్సిపల్ కమిషనర్ ఎదులాపురం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ నిబంధన మేరకు ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహం( బి )ఖమ్మం తనిఖీ చేసినారు విద్యార్థుల మెనూ రిజిస్టర్స్ కిచెన్ రూమ్ స్టోర్ రూమ్ టాయిలెట్స్ ను పరిశీలించడం జరిగింది. విద్యార్థుల కు వండిన ఆహారం తిని సంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యార్థులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించి వసతి గృహానికి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు కష్టపడి చదవి.ప్రతిభను చాటాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి ఎస్. కే సైదులు సిబ్బంది పాల్గొన్నారు.

# తిరువూరు ఎమ్మెల్యే కొలికపుడి కి తేనేటి విందు

వైరా టౌన్(సూర్య న్యూస్):-





తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావుకి వైరాలో స్థానిక మునిసిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు తేనేటి విందు ఇచ్చారు. ఎమ్మెల్యే శ్రీనివాసరావు హైదరాబాద్ వెళుతూ మార్గ మధ్యలో తన చిరకాల మిత్రుడు ముళ్లపాటి సీతారాములును కలుసుకునేందుకు వైరాలో ఆగారు.ఈ నేపథ్యంలో ముళ్ళపాటి ఇంటికి వచ్చి తేనేటి విందు స్వీకరించారు. అనంతరం ఒక గంట పాటు తెలంగాణ రాజకీయాల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వైరా మాజీ ఎంపీపీ కట్టా కృష్ణార్జున రావు, వర్తక సంఘం అధ్యక్షులు వనమా.విశ్వేశ్వరరావు, మద్దెల రవి, ముళ్ళపాటి రంగారావు, ఊరుకొండ శ్రీనివాసరావు, మిట్టపల్లి సత్యంబాబు, నూకల ప్రసాదు, నూకల వాసు, , వజినేపల్లి చక్రవర్తి, , కొమ్మినేని అశోక్, రేచర్ల సైదులు,కొల్లా రాంబాబు,రవితేజ,వెలిశెట్టి నరసింహారావు,వేమిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, పైడిపల్లి శ్రీనివాసరావు, పాసంగులపాటి.కోటేశ్వరరావు దేవిడ్ మరియు ముళ్ళపాటి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా మరణించిన వారికి ఆర్థిక సహాయం

## .అందించిన ఏదులాపురం కాంగ్రెస్ నాయకులు

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :



ఖమ్మం రూరల్ మండలంలో బుధవారం వరంగల్ క్రాస్ రోడ్ మరియు ఏదులాపురం గ్రామం లో మరణించిన కుటుంబాలకు పిఎస్ఆర్ ట్రస్టు ద్వారా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఒక్క ఒక్క కుటుంబానికి 10000 రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏదులాపురం మున్సిపాలిటీ నాయకులు అజ్మీర అశోక్ నాయక్ , తమ్మినేని నవీన్ , అంబటి సుబ్బారావు , కందుకూరి వెంకట నారాయణ , భూక్యా సురేష్ నాయక్ , వెంపటి రవి గహ, కళ్లెం శేషిరెడ్డి , రామ్ శెట్టిరమేష్ , వెంపటి వెంకన్న , కేశిరెడ్డి సురేందర్ రెడ్డి , అప్పలనేని తారక రామారావు , సుంకర రమేష్ , శివలింగం , కిరణ్ , టెలికాం డైరెక్టర్ రంజిత్ నాయక్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ భద్రకాళి , చీకటి శ్రీనివాస్ రావు , దేవరకొండ రవి పాల్గొనడం జరిగినది.

# బోలోరో వ్యాన్ ఢీకొని వ్యక్తి మృతి...

ఎర్రుపాలెం, సూర్య

మేజర్ న్యూస్ :-



మండల పరిధిలోని జమలాపురం గ్రామ శివారులో..రోడ్డు ప్రమాదం జరిగి వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. ఎర్రుపాలెం ఎస్సై రమేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ... మైలవరం గ్రామానికి చెందిన కంచెన శేఖర్ జమలాపురం స్వామి వారి దర్శనానికి వచ్చి తిరిగి వెళ్తున్నాడు. దర్శనం అనంతరం భార్య - కుమారుడు ట్రాక్టర్ పై వెళుతున్నారు. కుమారుడు ఏడుస్తున్నాడని భార్య ఫోన్ చేయడంతో తిరిగి రిటన్ వచ్చే సమయంలో అటువైపు వస్తున్న బోలోరో వ్యాను అతివేగంగా వచ్చి ఢీ కొట్టింది. అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఎరుపాలెం పోలీసులు తండ్రి సుబ్రహ్మణ్యేశ్వర రావు ఫిర్యాదు మేరకు ఎరుపాలెం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యం.....




**-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
**-మహిళల పేరిట సంక్షేమ పథకాలు అమలు**
**-నేలకొండపల్లి డిగ్రీ కళాశాలలో వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్ని మొక్కలు నాటి, మార్కెట్ యార్డులో మండల లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను అందజేసిన మంత్రి పొంగులేటి**




**నేలకొండపల్లి, జూలై 30:సూర్య మేజర్ న్యూస్...**

కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్నదని, మహిళల పేరిట సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు లతో కలిసి బుధవారం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్ని మొక్కలు నాటారు. అనంతరం నేలకొండపల్లి మండల వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణ లో మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన నూతన రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ తో కలిసి మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేదల కష్టాలు చూసిన ప్రభుత్వం వారికి భరోసా కల్పించే విధంగా పాలన కొనసాగిస్తున్నదని అన్నారు. ప్రతి రోజు పేదల ముఖంలో చిరునవ్వు ఉండేలా తెలంగాణ రాష్ట్రంలో పాలన సాగుతోందని అన్నారు. ప్రతి ఇంటికి మహిళలు మహాలక్ష్మి లుగా ఎన్ని కష్టాలు వచ్చినా ఇండ్లను ఉన్నత స్థాయికి తీసుకొని వెళ్తారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందని, ఇందిరమ్మ ఇండ్లను కూడా మహిళల పేరిట ప్రభుత్వం అమలు చేస్తున్నదని అన్నారు. గతంలో దివంగత నేత వైఎస్సార్ హయాంలో లక్ష మంది మహిళలను లక్షాధికారులు చేస్తామనీ మాట ఉండేదని, ప్రస్తుతం కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పోయిన ఆర్థిక సంవత్సరంలో సున్నా వడ్డీతో 25 వేల కోట్ల రూపాయలు 65 లక్షల మంది మహిళ సంఘాల మహిళలకు అందించామని అన్నారు. గడిచిన 4 నెలల్లో మహిళలకు ప్రజా ప్రభుత్వం సున్నా వడ్డీ క్రింద 855 కోట్లు మహిళా సంఘాలకు విడుదల చేశామని అన్నారు. ప్రతి నియోజక వర్గంలో మహిళ శక్తి సంబరాలు నిర్వహిస్తూ సున్నా వడ్డీ సొమ్ము చెక్కులను పంపిణీ చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాల్లో చేరే వయస్సును కనీస వయస్సు 15 సంవత్సరాలు గరిష్ట వయస్సు 65 సంవత్సరాలకు సవరించామని అన్నారు.మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు, పెట్రోల్ బంక్, రైస్ మిల్ వంటి వ్యాపారాలలో అవకాశం కల్పిస్తున్నా మని, రైతులు పండించే ధాన్యం కొనుగోలు బాధ్యతలు కూడా మహిళా సంఘాలకు అప్పగించామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యత కూడా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగించా మని మంత్రి తెలిపారు. గత పాలకులు పేద కుటుంబానికి రేషన్ కార్డు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మంత్రి విమర్శించారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని, అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి రేషన్ కార్డు జారీ చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఉగాది నుంచి రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, మూడు నెలలకు సంబంధించిన రేషన్ ఒకేసారి పంపిణీ చేశామని అన్నారు.



గత పాలకులు 10 ఏళ్ళలో రైతులకు 17 వేల కోట్ల రుణ మాఫీ చేస్తే ప్రజా ప్రభుత్వం ఏడాది కాలంలోనే దాదాపు 21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని, సన్న వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అర్హులైన పేదలందరికీ దశలవారీగా తప్పనిసరిగా అందించే బాధ్యత తనపై ఉందని అన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వం నూతనంగా రేషన్ కార్డులు పంపిణీ చేస్తుందని, మన ఖమ్మం జిల్లాలో 19 వేల 690, పాలేరు నియోజకవర్గంలో 4 వేల 225 నూతనంగా పేదల కుటుంబాలకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. అదే విధంగా ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డులలో 62 వేల కొత్త సభ్యులను నమోదు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ప్రతి పేదవాడికి నెలకు 6 కిలోల సన్న బియ్యం రేషన్ ద్వారా సరఫరా చేస్తున్నామని అన్నారు. రేషన్ కార్డుతో బియ్యం మాత్రమే కాకుండా ప్రభుత్వం అమలు చేసే వివిధ సంక్షేమ కార్యక్రమాలు కూడా అమలు అవుతాయని అన్నారు. రేషన్ కార్డులు పంపిణీ నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని, అర్హులు ఎవరైనా ఉంటే తహసిల్దార్ కార్యాలయం లేదా మీ సేవా ద్వారా దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి మంజూరు చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రతి పథకాన్ని మహిళల పేరిట అమలు చేస్తుందని, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం మహిళలకు అందించడం ద్వారా పేద కుటుంబాలు బాగు పడుతున్నాయని అన్నారు. కొత్త రేషన్ కార్డు వచ్చిన ప్రతి కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ జరుగుతుందని అన్నారు.అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు సమాంతరంగా పాలేరు నియోజకవర్గంలో అమలవుతు న్నాయని అన్నారు. పాలేరు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు ట్రస్టు ద్వారా మంత్రి సైకిళ్లను పంపిణీ చేశారని తెలిపారు. నూతన రేషన్ కార్డు లబ్ధిదారులు పేద కుటుంబాలకు నూతనంగా రేషన్ కార్డులు అందిస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రివర్యులు నేలకొండపల్లి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. చెరువు మాదారం గ్రామంలో 88.5 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, బోదులబండ గ్రామంలో 15 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, మండ్రాజుపల్లి గ్రామంలో మండ్రాజుపల్లి నుండి కోరట్లగూడెం వరకు 2 కోట్ల 20 లక్షలతో నిర్మించనున్న బి.టి.రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఆర్డీఓ నరసింహా రావు, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ ఎర్రయ్య, నేలకొండపల్లి మార్కెట్ కమిటి చైర్మన్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఏ.పరంజ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజల్లో నమ్మకం కల్పించాలి...

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-ప్రభుత్వ వైద్యుల హాజరు సక్రమంగా ఉండాలి**
**-ఆధార్ బేస్ హాజరులో ప్రభుత్వ వైద్యులు నమోదు అవ్వాలి**
**-అందుబాటులో ఉన్న ప్రతి మెషినరీ సద్వినియోగం చేసుకోవాలి,-తెలంగాణ వైద్య విధాన పరిషత్ వైద్యులతో సమీక్ష చేపట్టిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

మెరుగైన సేవలతో ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజల్లో నమ్మకం కల్పించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ వైద్యులతో ఆసుపత్రుల పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.లిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, జిల్లాలోని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మంచి సేవలు అందించాలన్నారు. జిల్లాలో 4 ఏరియా ఆసుపత్రులు, 3 సామాజిక ఆరోగ్య కేంద్రాలు వైద్య విధాన పరిషత్ ద్వారా నిర్వహింప బ బడుతున్నాయన్నారు. సత్తుపల్లి, మధిర, కల్లూరు ఏరియా ఆసుపత్రుల నూతన భవనాల నిర్మాణం పూర్తయి, ప్రారంభానికి సిద్ధం అయ్యాయన్నారు. ప్రారంభానికి ముందే త్రాగునీరు, పవర్ సప్లయి, టాయిలెట్స్ తదితర మౌళిక సదుపాయాలు పూర్తిస్థాయిలో ఉండేట్లు, చిన్న చిన్న పనులు మిగులు ఉంటే యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. త్రాగునీటికి మిషన్ భగీరథ ద్వారా ఏర్పాట్లు చేయాలన్నారు. వైద్యుల హాజరు సక్రమంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే రెండు రోజుల్లో వైద్యులందరూ ఆధార్ ఆధారిత హాజరు యాప్ లో నమోదు అవ్వాలని అన్నారు. అనుమతి, సమాచారం లేని గైర్హాజరు అవరాదని, క్షేత్ర స్థాయిలో వెళ్ళవలసి వస్తే, హాజరు నమోదు పిదప వెళ్లాలని అన్నారు. ప్రతిరోజూ హాజరు నివేదిక సమర్పించాలని కలెక్టర్ అన్నారు.అందుబాటులో ఉన్న పరికరాల ఆడిట్ చేయాలని, మరమ్మత్తులో ఉన్న పరికరాల వివరాలు దృష్టికి తేవాలని, ప్రతి పరికరం పనిచేసే విధంగా మరమ్మతులు పూర్తిచేసుకుని, సమర్థవ ంతంగా వినియోగించుకోవాలన్నారు. అవసరమైన మందులు ఆసుప తుల్లో అందుబాటులో ఉండాలన్నారు. ఏవైనా మందులు అందుబాటులో లేక,సరఫరా లేకుండా ఉన్నట్లయితే, స్థానికంగా కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని, బయటి మందులు రోగులకు రాయకూడదని అన్నారు. పరీక్షలు టి హబ్ కు పంపేవి కాకుండా, ఆసుపత్రుల్లో కిట్లు ఉన్నవి అక్కడే చేయాలని కలెక్టర్ తెలిపారు. టెస్టింగ్ పరికరాలు కావాల్సినవి అందుబాటులోకి తెస్తామన్నారు.మేజర్ ఆపరేషన్లు చేపట్టాలన్నారు. బ్లడ్ బ్యాంక్, డయాలసిస్ యూనిట్, మార్చురీ ల ఏర్పాటుకు అవసరమైన చోట ప్రతిపాదనలు పంపాలన్నారు. ప్రభుత్వ వైద్యులు సేవాదృక్పథంతో పనిచేయాలని, తమ వైఖరి మార్చుకోవాలని కలెక్టర్ అన్నారు. ఒక్కొక్కటిగా గ్యాప్ లన్ని పూరిస్తామన్నారు. ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకొని మంచి ఫలితాలు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, ఆసుపత్రుల సూపరింటెండెంట్ లు, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వరరావు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



